**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 246 | శుక్రవారం 15- 05 - 2026 | పేజీలు : 4 | వెల. 2/-



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్


తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## నీట్' ఎప్పుడు ఉండొచ్చంటే.?





**ఇంటర్నెట్ డెస్క్:** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ -అండర్ గ్రాడ్యుయేట్(నీట్ యూజీ) 2026 రీ షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. అకడమిక్ క్యాలెండర్ సహా ఇతర ప్రధాన పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, కొత్త తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) డీజీ తెలిపారు. అయితే.. ఈ పరీక్షను జూన్‌లో నిర్వహించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. 2024లోనూ ఇదే తరహాలో నీట్ యూజీ పరీక్ష రద్దైన సందర్భంలో జూన్ 23న మరోసారి పరీక్ష జరిగింది. ఎన్టీఏ అధికారుల ప్రకారం.. నీట్ పరీక్ష కోసం అభ్యర్థులు మళ్లీ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదు. మే 2026లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలు, ఫీజుతో పాటు ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలు వంటివి అలాగే కొనసాగుతాయి. అయితే.. అడ్మిట్ కార్డులను మాత్రం కొత్తగా జారీచేస్తారు. హాల్ టికెట్లు విడుదలైన తర్వాత neet.nta.nic.in వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటాయి.

**దర్యాప్తు ముమ్మరం..**

నీట్ యూజీ పేపర్ లీక్ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేసిన సీబీఐ అధికారులు.. ఇప్పటివరకు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు నాసిక్(మహారాష్ట్ర)కు చెందిన శుభమ్ ఖైర్నార్, జైపూర్(రాజస్థాన్)కు చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్, వికాస్ బివాల్, గురుగ్రామ్(హరియాణా)కు చెందిన యశ్ యాదవ్‌లను నేడు ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే.. లీకైన ప్రశ్నపత్రం కోసం విద్యార్థుల నుంచి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నిందితులు వసూలు చేసినట్లు సమాచారం.

# సీఎం చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం...



**అమరావతి, మే 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనలతో పొదుపు బాట పట్టింది ఏపీలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం. మనదేశం-మన బాధ్యత పేరుతో పలు నిర్ణయాలను ప్రకటించింది. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ప్రధానంగా వనరుల ఆదాపైనే చర్చ జరిగింది. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదన్న ముఖ్యమంత్రి మరిన్ని పొదుపు చర్యలను సూచించారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని, కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని, అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలన్నారు చంద్రబాబు. ప్రతి శుక్రవారం నో వెహికల్ డే గా అనుసరించాలని సూచించారు. విద్యుత్ కంటే.. సోలార్ ఎనర్జీనే ఎక్కువ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని.. చంద్రబాబు అధికారులకు సూచించారు.

అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. దీంతోపాటు ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని, జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొంతమంది అధికారులు నాలుగైదు కార్లు వినియోగిస్తున్నారని.. ఇకపై ఒక అధికారికి ఒక అధికారిక వాహనమే ఉండాలని సీఎం స్పష్టం చేశారు.

**ప్రధాని మోదీ బాటలో చంద్రబాబు, పవన్ కల్యాణ్**

కాగా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొదుపు సూచనలతో పలు రాష్ట్రాల ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఇంధన పొదుపును ప్రోత్సహించేందుకు కీల నిర్ణయాలు తీసుకుంటున్నాయి.. ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు 2 రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వనున్నట్లు సీఎం రేఖా గుప్తా ప్రకటించారు. ఇప్పటికే.. ప్రధాని మోదీ తన కాన్వాయ్ లోని వాహనాల సంఖ్యను రెండుకు కుదించిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలోనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వాహనాల సంఖ్యను 50 శాతానికిపైగా తగ్గిస్తూ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే.. ఏపీ ప్రభుత్వం.. పలు మార్గదర్శకాలను విడుదల చేసింది.


## బ్రిక్స్ సమావేశానికి హాజరైన ప్రధాని మోదీ..



**న్యూఢిల్లీ, మే 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ రాజధానిలో జరుగుతున్న బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు, పరిశీలక దేశాల ప్రతినిధులను ప్రధాని మోదీ కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఉన్నత స్థాయి దౌత్య సమావేశంలో పాల్గొంటున్న సభ్య, భాగస్వామ్య దేశాల మంత్రులు, ప్రతినిధులతో ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోలు దిగారు. నుంచి మే 15 వరకు బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశాలకు న్యూఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రధాని మోదీ రావడానికి ముందు ఈ కార్యక్రమానికి

2లో

## ఏపీ పీజీఈసెట్-2026 ఫలితాలు



**అమరావతి, మే 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించే ఏపీ పీజీఈసెట్ -2026 ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఫలితాలను విడుదల చేశారు. ఏపీపీజీఈసెట్-2026లో 93.29 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 9,990 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. మొత్తం 9,320 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ర్యాంక్ కార్డులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ద్వారా ర్యాంక్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. ఏపీ పీజీఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు.



## పర్యాటక రంగంలో భారత్-అమెరికా బంధం బలోపేతం: మంత్రి దుర్గేశ్

**అమరావతి, మే 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పర్యాటక రంగంలో భారత్ - అమెరికా బంధం బలోపేతమవుతోందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమెరికా పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా సచివాల

2లో




2లో

## ట్రాన్స్‌జెండర్స్‌కి స్వయం ఉపాధి..

## ఆర్డీటీకి భవిష్యత్తులోనూ అండగా ఉంటా..

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆర్డీటీ ఓ సంస్థ కాదని.. గొప్ప సేవా వ్యవస్థ అని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆర్డీటీ ద్వారా అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో తాను ఆర్డీటీ సేవలు చూశానని.. ఇక్కడ అందుతున్న సేవలు తనను బాగా కదిలించాయని చెప్పుకొచ్చారు. ధర్మవరం నియోజకవర్గం బత్తులపల్లి ఆర్డీటీ ఆస్పత్రిని మంత్రి లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. తాను చేపట్టిన పాదయాత్ర అనంతపురం దాటినా అనేకసార్లు ఆర్డీటీ గురించి తెలుసుకున్నానని తెలిపారు. గతంలో అనేక ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు.

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (=ఙు) డెరెక్టర్ మాంచో ఫెర్రర్‌తో చాలాసార్లు మాట్లాడి ఫాలో అప్ చేశామని మంత్రి లోకేశ్ తెలిపారు. అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తోండటంతో తాను మద్దతు ఇచ్చానని అన్నారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇలాంటి సంస్థలు, ప్రజల కష్టాలు తెలుసుకోవడం కోసమే తాను పాదయాత్ర చేశానని ప్రస్తావించారు. ఆర్డీటీ సంస్థకు సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.



రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీకి అందరూ అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని చెప్పుకొచ్చారు. కష్టకాలంలో ఓర్పు, సహనంతో సేవలు చేస్తూ వచ్చిన మాంచోకి ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీటీ సేవలు రాయలసీమకే కాదని.. ఏపీకి విస్తరించాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రేమతో సేవ చేయడం మాంచో కుటుంబం ఆశయమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

**లోకేశ్‌కు ఘన స్వాగతం..**

అంతకుముందు బత్తులపల్లిలో మంత్రి నారా లోకేశ్‌కు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్

2లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## బ్రిక్స్ సమావేశానికి హాజరైన ప్రధాని మోదీ..

హాజరయ్యేందుకు వచ్చిన వివిధ దేశాల విదేశాంగ మంత్రులు, ప్రతినిధులు, అలాగే పరిశీలక దేశాల విదేశాంగ మంత్రులు, ప్రతినిధులకు కేంద్ర మంత్రి జైశంకర్ స్వాగతం పలికారు. ఈ సదస్సుకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి రోనాల్డ్ లామోలా, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వీరా, ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుగియోనో, ఇథియోపియా మంత్రి గెడియన్ తిమోతేవోస్ హెస్సెబోన్, యూఏఈ విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఖలీఫా షహీన్ అల్ మరార్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆర్థిక సహకారం, వాణిజ్యం, అభివృద్ధి, ప్రపంచ, ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగిన కీలక అంశాలపై చర్చించనున్నారు. కాగా, ఈ ఏడాది జనవరి 1 నుంచి బ్రిక్స్ కూటమికి భారతదేశం అధ్యక్షత వహిస్తోంది. ఈ కూటమికి భారత్ అధ్యక్షత వహించడం ఇది నాలుగోసారి. అలాగే 2012, 2016, 2021 సంవత్సరాల్లో కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు భారత్ ఆతిథ్యమిచ్చింది.

## పర్యాటక రంగంలో భారత్-అమెరికా బంధం బలోపేతం: మంత్రి దుర్గేశ్

యంలో మంత్రి దుర్గేశ్‌తో 'యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్' భేటీ జరిగింది. రాష్ట్ర పర్యాటక సంస్కరణలపై ప్రశంసలు -- అమెరికా ఇన్వెస్టర్ల దృష్టికి ఏపీ పర్యాటక రంగం విధానాలను తీసుకెళ్తామని వెల్లడించారు. ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే ప్రక్రియలో ఇలాంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భారత్ – అమెరికా 75 ఏళ్ల మైత్రిపై మంత్రి దుర్గేశ్‌కి ప్రత్యేక పుస్తకం అందజేశారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కి స్వయం ఉపాధి..

**అమరావతి, మే 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. ట్రాన్స్‌జెండర్స్‌కి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి డీబీవీ స్వామి అధ్యక్షతన ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా డీబీవీ స్వామి మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్స్‌కి ఆస్పత్రుల్లో ప్రత్యేక ఓపీ సదుపాయం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. బహిరంగ ప్రదేశాలు, ఆస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్స్‌కి ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సెర్ప్, మెప్మా సహకారంతో ట్రాన్స్‌జెండర్స్‌కి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. తిరుపతిలో గరీమా గృహం ఏర్పాటు చేసి నిరాశ్రయులైన వారికి ఆసరా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. ట్రాన్స్‌జెండర్స్‌లోని 676 మందికి ఇప్పటికే గృహాలు కేటాయించామని తెలిపారు. వారి రక్షణ కోసం సీఐడీ కేంద్ర కార్యాలయంలో స్వాభిమాన్ పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్‌లైన్ (1091) ఏర్పాటు చేశామని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్‌కి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ప్రకటించారు. మనమిత్ర వాట్సాప్ యాప్, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా వారు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీబీవీ స్వామి పేర్కొన్నారు.

## ఆర్డీటీకి భవిష్యత్తులోనూ అండగా ఉంటా..

పరిటాల శ్రీరామ్ ఘనస్వాగతం పలికారు. పెద్దఎత్తున స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు లోకేశ్‌ను చూడటానికి తరలివచ్చారు. మంత్రి నారా లోకేశ్ రాకను పురస్కరించుకొని పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు బాణాసంచా కాల్చారు. బత్తలపల్లి సెంటర్ నుంచి టీడీపీ శ్రేణులతో కలిసి లోకేశ్ భారీ ర్యాలీ తీశారు. అందరికీ అభివాదం చేస్తూ లోకేశ్ ముందుకు సాగారు.

## భక్తుల ఇలవేల్పు కణం పల్లి నల్లమ్మ తల్లి మొక్కుల తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి




**కణంపల్లి, మే 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండలంలోని కణంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ నల్లమ్మ తల్లి భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. ఎన్నో తరాల క్రితమే ఈ గ్రామంలో స్వయంభూ పుట్టశిలగా వెలసిన అమ్మవారు, తనను నమ్ముకున్న భక్తుల కోర్కెలను తీరుస్తూ ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతున్నారు. ఇక్కడి పుట్టశిల అత్యంత పవిత్రమైనదని, తమ మనసులోని బాధలను, కోరికలను అమ్మవారికి విన్నవించుకుంటే త్వరలోనే అవి నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. గ్రామ దేవతగా, శక్తి స్వరూపిణిగా వెలసిన నల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తుంటారు. భక్తుల కష్టాలను కడతేరుస్తూ, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు నీరాజనాలు అందుకుంటున్నారని ఆలయ పూజారులు పేర్కొన్నారు..

## బిఐజిఎస్ పథకం తో రేపల్లె గ్రామీణ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు


- బాపట్ల జిల్లా, రేపల్లె గ్రామీణ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు.
- రేపల్లెలో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త వెలుగు.
- రూ.1.20 కోట్లతో ఆధునిక వసతులు.




**ది 14 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** ఒకప్పుడు మౌలిక వసతుల కొరతతో కనిపించిన ప్రభుత్వ పాఠశాలలు... ఇప్పుడు ఆధునిక సదుపాయాలతో కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. రేపల్లె నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తవడంతో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. పీఎం శ్రీ, బిఐజిఎస్ తదితర పథకాల కింద సుమారు రూ.1.20 కోట్ల వ్యయంతో పాఠశాలలను అభివృద్ధి చేశారు. పీటేరు, గుల్లపల్లి, వుల్లిపాలెం, నిజాంపట్నం పాఠశాలల్లో ఆధునిక లైబ్రరీలు, సైన్స్ ల్యాబ్‌లు, ప్లే ఫీల్డ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్ పర్యవేక్షణలో పనులు వేగంగా పూర్తయ్యాయి. విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తూ రేన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్, ర్యాంపులు, హ్యాండ్ రైలింగ్స్ ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు క్రీడా మైదానాలను కూడా అభివృద్ధి చేశారు. బిఐజిఎస్ పథకం కింద వీవీ లంక, పరిసవారిపాలెం, చింతారేవు, కల్లిపాలెం పాఠశాలల్లో బౌండరీ వాల్స్, బాలుర మరుగుదొడ్లు నిర్మించారు. ఈ మార్పులతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతుండగా, గ్రామీణ విద్యార్థులకు కూడా నగర స్థాయి విద్యా సదుపాయాలు అందుతున్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## 22ఏ నిషేధిత భూములపై జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం




**ది 14 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించి యాజమాన్య హక్కులు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. 22ఏ నిషేధిత భూములపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నిషేధిత భూముల జాబితా నుంచి అర్హులైన వారిని తొలగించే ప్రక్రియ సమర్థంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. కర్లపాలెం, పి.వి.పాలెం మండలాల నుంచి నమోదైన 48 అర్జీలపై కలెక్టర్ సుదీర్ఘంగా విచారించారు. నమోదైన దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాల నకళ్ళు, భూమి హక్కులకు సంబంధించిన తదితరమైన దస్త్రాలపై విచారణ జరిపారు. అర్హులైన వారి భూమికి హక్కు పత్రాలు ఇస్తామన్నారు. వెబ్ ల్యాండ్, ఆన్ లైన్ ద్వారా భూమికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నూతన కలెక్టరేట్ కు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన భూమి, భూమికి సంబంధించిన సర్వే నెంబర్లు, తదితర అంశాలను జోడిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉందన్నారు. ఆ మేరకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. అలాగే బాపట్లలో హెలిప్యాడ్ స్థలం ఎంపిక చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. మే 30వ తేదీన బాపట్ల పట్టణంలో పెట్రోల్ బంక్ ను ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, ల్యాండ్ రికార్డ్స్ ఏడి శేషగిరిరావు, సంబంధిత మండలాల తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఓటర్ల జాబితా విశ్లేషణ

**ది 14 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్).** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జిల్లాలో సమర్థంగా సాగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఓటర్ల ప్రత్యేక జాబితా సవరణపై రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. సంక్షిప్త సవరణ జాబితా రూపొందించడానికి 2002 నాటి ఓటర్ల జాబితాను 2024 ఓటర్ల జాబితాతో సరిపోల్చే ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. అద్దంకి నియోజకవర్గం విడిపోయిన తర్వాత ఐదు నియోజకవర్గాలలోని 20 మండలాలలో 10, 50, 374 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారన్నారు. 5,11,325 మంది పురుషులు కాగా, మహిళా ఓటర్లు 5,38,981 మంది ఉన్నారని, ఇతరులు 68 మంది ఉన్నారన్నారు. 1,212 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే 6.53 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేశామన్నారు. జాతీయస్థాయి ఎన్నికల కమిషన్ కు 1,260 ఫిర్యాదులు రాగా, 1,255 పరిష్కరించామన్నారు. డబల్ ఎంట్రీలుగా ఉన్న ఓటర్లను తొలగించామన్నారు. గత ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 27,520 అర్జీలు రాగా 23,320 పరిష్కరించామని కలెక్టర్ చెప్పారు. 3,711 అర్జీలను తిరస్కరించామని, కేవలం 489 పెండింగ్ లో ఉన్నాయన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను



అనుసరించి ఓటర్ల జాబితాను సరిపోల్చుతున్నామన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, రాజకీయ పార్టీల నాయకులు రామకృష్ణ, గంగయ్య, ఏ.బాలాజీ రెడ్డి, ఐ మాల్యాద్రి, డి రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల టౌన్ హాల్‌లో పొట్టి శ్రీరాములు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్‌కు ఐక్యవేదిక వినతి




**ది 14 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** తెలుగు జాతి గర్వించదగ్గ చారిత్రక నేపథ్యం ఉన్న బాపట్ల టౌన్ హాల్ ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విజ్ఞాన కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ బాపట్ల ప్రాంతీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను కోరారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసిన ప్రతినిధి బృందం, ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేసి, బాపట్ల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. బాపట్ల పట్టణంలోని ప్రథమాంధ్ర మహాసభ శతాబ్ది రాష్ట్ర ప్రచార వేదిక (ఆంప్ర) ఆధ్వర్యంలో 'బాపట్ల ప్రాంతీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక' అధికారికంగా ఆవిర్భవించిన నేపథ్యంలో, ఈ సంఘం తన తొలి ప్రధాన కార్యాచరణను చేపట్టింది. బాపట్ల ప్రాంత చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు, పట్టణాన్ని విద్యా, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ ఐక్యవేదిక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా టౌన్ హాల్ ప్రాంగణంలో విజ్ఞాన కేంద్రంతో పాటు, విద్యార్థులు మరియు పరిశోధకుల కోసం ఆధునిక హంగులతో కూడిన లైబ్రరీని, స్థానిక ప్రజల ఆరోగ్యం కోసం వాకింగ్ ట్రాక్‌ను నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్ బోస్ మాట్లాడుతూ, 1913లో ప్రథమ ఆంధ్ర మహాసభ జరిగిన బాపట్ల టౌన్ హాల్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, అది తెలుగువారి ఆత్మగౌరవానికి, చైతన్యానికి నిలువుటద్దమని పేర్కొన్నారు. అటువంటి పవిత్ర స్థలంలో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన పూర్వీకుల త్యాగాలను, చరిత్రను వివరించే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న బాపట్ల ప్రథమాంధ్ర మహాసభ 113వ వార్షికోత్సవం పురస్కరించుకుని పట్టణవ్యాప్తంగా భారీ ఎత్తున చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని ఐక్యవేదిక తీర్మానించింది. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వర్ రెడ్డి, కన్వీనర్ గురజాల శ్రీనివాసరావు, డాక్టర్ గోరంట్ల శాంతారాం, తోట రామాంజనేయులు, మహిళా సమైక్య అధ్యక్షురాలు కోలా పద్మజ, సెక్రెటరీ అనంత కుమారి, కే. సుబ్బారావు, శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మరియు నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ ఆవల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. బాపట్ల సర్వతోముఖాభివృద్ధి కోసం రాజకీయ విబేధాలను పక్కన పెట్టి, ప్రజలందరూ ఒకే తాటిపైకి రావాలని ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# పేద కుటుంబాలకు ఉచిత సున్నతి, మందులు, కిరాణా సరుకుల పంపిణీ





**చీరాల, మే 14 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని వెంగళరావు నగర్ ముస్లిం షాదీఖానాలో జమియతుల్ ఉలమా-ఏ-హింద్ ఆధ్వర్యంలో పేద మరియు నిరుపేద ముస్లిం కుటుంబాలకు చెందిన చిన్నారులకు ఉచిత సున్నతి (ఖత్నా) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 నుంచి 40 మంది చిన్నారులకు సున్నతి నిర్వహించి, వారికి అవసరమైన సహాయ సామగ్రిని కూడా అందజేశారు.

సమాజ సేవా దృక్పథంతో ఎటువంటి లాభాపేక్ష లేకుండా పూర్తిగా ఉచితంగా నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. చిన్నారుల కుటుంబాలకు నెయ్యి, పంచదార, బెల్లం, కొబ్బరి, మినుములు తదితర కిరాణా సరుకులతో పాటు వైద్యానికి అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు.సున్నతి చేయించుకున్న ప్రతి చిన్నారికి సంప్రదాయంగా ఉపయోగించే ఎర్రటి టవల్‌ను అందజేశారు. కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు చిన్నారుల తల్లిదండ్రులు కమిటీ సభ్యులు మరియు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనాస్ సూఫీ, ఖాసీం సాహెబ్, షరీఫ్, మన్సూర్, ఇలియాస్, గౌసుల్ ఆజమ్, ఇస్మాయిల్, అయూబ్, మౌలానా ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. ఇది తొలి సంవత్సరం నిర్వహిస్తున్న కార్యక్రమమని, భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు జమియతుల్ ఉలమా-ఏ-హింద్ సభ్యులు తెలిపారు. సమాజంలోని దాతృత్వం కలిగిన ముస్లిం పెద్దలు కలిసి ఈ సేవా కార్యక్రమానికి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# ఘనంగా వైకాపా నేత కత్రిమల చెన్నకేశవరెడ్డి గృహప్రవేశం



**పామిడి మే 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, డైనమిక్ లీడర్ కత్రిమల చెన్నకేశవరెడ్డి నూతన గృహప్రవేశ మహోత్సవం పామిడి పట్టణంలో అత్యంత వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, పార్టీ శ్రేణుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలువురు పాత్రికేయ మిత్రులు హాజరై చెన్నకేశవరెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వార్త రిపోర్టర్ మల్లికార్జున, సూర్య రిపోర్టర్ సుబ్బు, 10 టీవీ రిపోర్టర్ శివప్రసాద్, సుమన్ టీవీ రిపోర్టర్ రాచేపల్లి శ్రీనివాసులు తదితరులు ఈ వేడుకలో పాల్గొన్న వారిలో ఉన్నారు.నూతన గృహంలో చెన్నకేశవరెడ్డి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల ఆశీస్సులతో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని పలువురు నేతలు, అభిమానులు ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని కోరుతూ భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ఆంధ్ర తెలంగాణ స్థాయి కబడ్డీ పోటీలు



**(బెల్లంకొండ. )(క్రైమ్ కౌంటర్) (నాయక్)** బెల్లంకొండ మండలం బెల్లంకొండ క క్రాస్ రోడ్డు వద్ద గంగిరెడ్డిపాలెం పరిధిలో వేంచేసి ఉన్న శ్రీ కొల్లూరు ప్రసన్నాంజనేయ స్వామి వారి 66వ వార్షికోత్సవ సందర్భంగా ఆంధ్ర తెలంగాణ పురుషుల మహిళల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు ఈ పోటీలకు పురుషులు14 జట్లు మహిళలు 14 జట్లు వచ్చినాయి అని నిర్వహులు తెలియజేశారు వేల మంది ప్రేక్షకుల మధ్య బుధవారం సాయంత్రం నుండి పోటీలు నిర్వహిస్తున్నారు ఈ పోటీలకు పర్యవేక్షకులుగా ఎస్ కే రియాజ్, ఎస్కే బాజీ, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, కార్తీక్, బ్రహ్మయ్య, నరసింహారావు, జాన్ సైదా, అనిల్, మ్యాచ్ లను పర్యవేక్షిస్తున్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆలయ ఈవో సనిమెళ్ళ కోటిరెడ్డి మాట్లాడుతూ శ్రీ కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి వారి 66 వ వార్షికోత్సవ సందర్భంగా ఐదు రోజులు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రస్థాయి పురుషుల మహిళల కబడ్డీ పోటీలను అనుభవిజ్ఞులైన ఎంపైర్ల తోటి జరుగుతున్నాయి అని అన్నారు హనుమంతుడు అతిబలవంతుడు ఆయన జయంతి సందర్భంగా మానసిక ఉల్లాసనందించే క్రీడల్లో ఒకటైన కబడ్డీ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ పోటీలకు రాష్ట్రస్థాయిలోని మెరుగైన జట్లు వచ్చినవి వారికి దేవస్థాన కమిటీ ద్వారా అన్ని వసతులను కల్పించడం జరిగింది ఆహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజుల నుండి కబడ్డీ పోటీలు జరుగుతున్నాయని వేల మంది ప్రజలు ఈ పోటీలను తిలకించడానికి వచ్చారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ఆసుల జగన్ అర్చకులు బొర్రా వెంకట అనంతచార్యులు ,జాలయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు

# చీరాలలో ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు

**--పండ్ల దుకాణాల్లో శాంపిల్స్ సేకరణ హైదరాబాదు ల్యాబ్ కు తరలింపు**



**చీరాల, మే 14:**బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. పట్టణంలోని పలు పండ్ల దుకాణాలపై ఏకకాలంలో తనిఖీలు చేపట్టి పండ్ల నాణ్యతను పరిశీలించారు. పచ్చిగా ఉన్న పండ్లను త్వరగా పక్వానికి తెచ్చేందుకు కాల్షియం కార్బైట్ వంటి రసాయనాలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మామిడి, యాపిల్, దానిమ్మ, జామ, అరటి తదితర పండ్లను క్షుణ్ణంగా పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. సేకరించిన నమూనాలను పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించినట్లు బాపట్ల జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ తెలిపారు. ల్యాబ్ నివేదికల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పండ్లకు కృత్రిమ రంగు లేదా రసాయనాలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన, ప్రజలు కూడా అనుమానాస్పద ఆహార పదార్థాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# సింహాచలం దేవస్థాన బోర్డు మెంబర్‌గా డాక్టర్ బండ్ల శ్రీధరణి

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ)-** ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం దేవస్థానం బోర్డు మెంబర్‌గా నరసరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ బండ్ల శ్రీధరణి నియమితులయ్యారు.వైద్య రంగంలో ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందిస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగొన్న ఆమెకు ఈ గౌరవప్రదమైన బాధ్యత దక్కడం పట్టణానికి గర్వకారణమని విశేషంగా భావిస్తున్నారు. డాక్టర్ బండ్ల రామచంద్ సహకారంతో డాక్టర్ శ్రీ ధరణి వైద్య సేవలతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.సేవా దృక్పథం,వినయం, సమాజంపై ఉన్న బాధ్యతాయుతమైన భావం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఇప్పుడు దేవస్థాన బోర్డు సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించనున్న ఆమె ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు,ఆధ్యాత్మిక సేవల విస్తరణలో కీలక పాత్ర పోషిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబును మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ ధరణిని ఎమ్మెల్యే అరవిందబాబు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



నరసరావుపేట ప్రజలు, స్నేహితులు,వైద్య వర్గాలు,అభిమానులు డాక్టర్ బండ్ల ధరణి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసి ఆమె మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రజలు కోరినా అన్న క్యాంటీన్లను వైసీపీ మూసేసింది



విజయవాడ: కృష్ణలంక, రాణిగారితోటలోని అన్న క్యాంటీన్లను ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. రూ.5 చెల్లించి టోకెన్ తీసుకున్న మంత్రి.. అందరితో కలిసి భోజనం చేశారు. ఆయనతో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర ఉన్నారు.అనంతరం

4లో

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా సాధనకై విజయవాడలో ఈ నెల 30న సదస్సు

# కరపత్రాలు విడుదల చేసిన దళిత నాయకులు



**చీరాల, మే 14 (క్రైమ్ కౌంటర్):** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. చీరాల అంబేద్కర్ సర్కిల్ వద్ద విజయవాడ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను దళిత మహాసభ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలను మాత్రమే బీసీ-సీలుగా పరిగణించి ఎస్సీ రిజర్వేషన్ సదుపాయాలను నిలిపివేయడం సామాజిక అన్యాయమని విమర్శించారు.

హిందూ సమాజంలో అంటరానితనం, వివక్ష కారణంగా మాల, మాదిగ వర్గాల వారు క్రైస్తవ మతాన్ని స్వీకరించారని ఆయన పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకులు చర్చిల ద్వారా వారికి విద్య, గౌరవం కల్పించారని గుర్తుచేశారు. కేవలం మత మార్పిడి ఆధారంగా ఎస్సీ హక్కులను తొలగించడం మనువాద ధోరణికి నిదర్శనమని అన్నారు.

బాపట్ల జిల్లాకు చెందిన చింతాడ ఆనంద్ ఘటనను ప్రస్తావిస్తూ, క్రైస్తవ మతాన్ని అనుసరించే దళితులకు ఎస్సీ హక్కులు వర్తించకపోవడం వల్ల అన్యాయం జరుగుతోందన్నారు. అగ్రకులాల వారు ఎస్సీ, ఎస్టీ ధ్రువపత్రాలతో పదవులు, ఉద్యోగాలు పొందుతున్నప్పటికీ, వారి సర్టిఫికెట్లపై చర్యలు ఆలస్యమవుతున్నాయని ఆరోపించారు.

సుప్రీంకోర్టు తీర్పుల అమలులో కూడా వివక్ష కనిపిస్తోందని, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్ వంటి అంశాల్లో దేశవ్యాప్తంగా సమాన అమలు జరగడం లేదని విమర్శించారు. రంగనాథ్ మిశ్రా కమిషన్ దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేయాలని సిఫార్సు చేసినప్పటికీ, ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. దళితుల భవిష్యత్తు తరాల హక్కుల కోసం విజయవాడ ఐలాపురం కన్వెన్షన్ హాల్లో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున దళిత క్రైస్తవులు హాజరై జయప్రదం చేయాలని నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమను రవి, నాయకులు కూచిపూడి బాబురావు, బొమ్మల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు 32 పరీక్షా కేంద్రాలు.

## పరీక్షలకు సిద్ధమైన 17,572 మంది విద్యార్థినీ విద్యార్థులు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం కె. గాంధీ.)**–పల్నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలో 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నామని డి.ఆర్.ఓ నారద ముని తెలిపారు.స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా రెవిన్యూ అధికారి వారి కార్యాలయంలో గురువారం డీఆర్వో నారదముని అధ్యక్షతన సప్లిమెంటరీ పరీక్షలపై సమన్వయ సమావేశ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి యం.నీలావతి దేవి మాట్లాడుతూ జిల్లాలో మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం మొత్తం 17,572 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ తొలి ఏడాది 10,789.ఇంటర్ ద్వితీయ సంవత్సరం 6,783 మందికి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మొత్తం 32 పరీక్షా కేంద్రాల లో పరీక్షలు జరగనున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో డీ.ఈ.వో,ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ,ఏ.పీ, సి.పి.డి.సి.ఎల్,డి.ఎం.హెచ్.ఓ,పోలీస్ శాఖ, తపాలా శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు,డి.ఈ.సి మెంబర్లు కే.వేణు,కె.టి.టి. వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# బేస్‌బాల్ క్రీడలో విజయం సాధించిన రొంపిచర్ల విద్యార్థులు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే. చదలవాడ.



**క్రైమ్ కౌంటర్ :రొంపిచర్ల (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)**–నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు బేస్‌బాల్ క్రీడలో సాధించిన విజయం గ్రామీణ క్రీడా ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విద్యార్థులను అభినందిస్తూ వారి జాతీయ స్థాయి ప్రయాణానికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల ఫలితంగానే రొంపిచర్ల జెడ్పీ హైస్కూల్ నుంచి బాలికల జట్టు జాతీయ స్థాయిలో మొదటి స్థానం,బాలుర జట్టు రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం సాధించి భువనేశ్వర్‌లో జరగనున్న నేషనల్స్‌కు ఎంపికయ్యారు.ఇది పల్నాడు జిల్లాకే కాకుండా మొత్తం ఆంధ్ర రాష్ట్రానికీ గర్వకారణం. విద్యార్థుల భువనేశ్వర్ ప్రయాణానికి టికెట్లు, క్రీడా దుస్తులు,బూట్లు, ఆహారం,మరియు నిత్యావసరాల కోసం సుమారు లక్ష రూపాయలు అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటీ,టెయిల్ మాస్టర్ తెలియజేశారు.ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మొత్తం ఖర్చును స్పాన్సర్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సహాయంలో రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు కొత్తమాసు మెహర్, శ్రీనివాస్, మోహన్,తాళ్లూరు సత్యనారాయణ తదితరులు భాగస్వాములయ్యారు. వీరంతా కలిసి లక్ష రూపాయలను విద్యార్థులకు అందజేశారు.పిల్లలు ఆరోగ్యంగా ఉండి, చక్కగా ఆడి,మంచి ఫలితాలు తీసుకురావాలి కోరారు. వారి ప్రయాణం, ఆహారం విషయంలో ఎలాంటి లోటు ఉండకూడదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ బేస్‌బాల్ అనేది చాలా శక్తివంతమైన క్రీడ అని తెలిపారు. “మా చిన్నతనంలో మేమూ ఆడేవాళ్లం మా నాన్న కూడా ఫిజికల్ డైరెక్టరే అని తెలిపారు.నేషనల్ స్థాయిలో ఉత్తరాది నుంచి బలమైన, పొడవైన క్రీడాకారులు వస్తారు అయితే మనోబలం ఉంటే ఎలాంటి ప్రత్యర్థినైనా ఎదుర్కోవచ్చున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయ్యారంటే దానికి మనోబలమే కారణం అన్నారు.అదే స్ఫూర్తితో మీరు ఆడండి”అని సూచించారు. అంతేకాకుండా క్రీడాకారులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను కూడా ఎమ్మెల్యే వివరించారు. డిగ్రీ పూర్తి చేసిన వారికి స్పోర్ట్స్ కోటా కింద 3% రిజర్వేషన్ ఉందని, మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కూడా వర్తిస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు నేరుగా పొందే అవకాశం ఉందని తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని పిల్లలకు పిలుపునిచ్చారు. విద్యార్థుల విజయం వెనుక కృషి చేసిన పాఠశాల హెడ్‌మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్, రొంపిచర్ల మండల గ్రామ నాయకులు, ముమ్మడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీరంతా సాఫ్ట్‌బాల్‌లో విజయం సాధించి ఆంధ్ర రాష్ట్ర పేరు నిలబెట్టాలని కోరారు.

# ఆంధ్రాలో కొత్త పింఛన్‌లు వీరికే.. ఇదిగో పూర్తి వివరాలు.




**అమరావతి, మే 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కిడ్నీ, లివర్, గుండె సంబంధిత తీవ్ర సమస్యలతో బాధపడుతున్న వారికి 895 కొత్త పెన్షన్లు మంజూరు చేసింది. పేదలు వైద్య ఖర్చులతో ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ బాధితులు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారు, అలాగే ద్వైపాక్షిక బోదకాలు, కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న అర్హులైన పేదలను ఈ కొత్త పెన్షన్ల పరిధిలోకి తీసుకొచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 895 మందికి ఈ పెన్షన్లు మంజూరు అయ్యాయి. దీంతో ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.86.34 లక్షల అదనపు భారం పడుతుందని మంత్రి వివరించారు. ఈ పెన్షన్లు పొందుతున్న వారికి ప్రతి నెలా 1వ తేదీన స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది వారి ఇళ్లకే వెళ్లి నగదు అందజేస్తారు. పేదలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా వారి వద్దకే సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య చికిత్సలతో ఇప్పటికే ఆర్థికంగా నలిగిపోయిన కుటుంబాలకు ఈ పెన్షన్ కొంత ఊరటనిస్తుందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రస్తుతం లక్షలాది మందికి వివిధ కేటగిరీలలో పెన్షన్లు అందుతున్నాయి. వృద్ధులు, వికలాంగులు, విధవలు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఇలా విభిన్న వర్గాల వారికి ప్రభుత్వం నెలనెలా ఆర్థిక సాయం అందిస్తోంది. గత కొన్నేళ్లుగా పెన్షన్ మొత్తాలను దశలవారీగా పెంచుతూ పేదలకు భరోసా కల్పిస్తోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతినెలా సుమారు 64 లక్షల సామాజిక భద్రతా పెన్షన్ల కోసం 2700 కోట్ల వరకు ఖర్చవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ మొత్తాన్ని గణనీయంగా పెంచడంతో పాటు అర్హులైన లబ్ధిదారుల సంఖ్యను కూడా విస్తరించింది. అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా నెలకు సుమారు రూ.2,700 కోట్లకు పైగా పెన్షన్ల రూపంలో పంపిణీ జరుగుతోంది. సంవత్సరానికి ఇది రూ.32,000 కోట్లకు పైగా వ్యయం అవుతోంది.ఇప్పటికే పలు దఫాలుగా కొత్త లబ్ధిదారులను చేర్చడం ద్వారా ప్రభుత్వం తన సామాజిక భద్రతా వ్యయాన్ని పెంచింది. తాజాగా మరో 895 మందిని చేర్చడంతో ఈ భారం మరింత పెరిగింది. అయినప్పటికీ పేదలకు అవసరమైన సాయం అందించడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు సాధారణంగా అధిక వైద్య ఖర్చులు భరించాల్సి వస్తుంది. డయాలసిస్, అవయవ మార్పిడి వంటి చికిత్సలు లక్షల రూపాయలు ఖర్చవుతాయి. అలాంటి కుటుంబాలు అప్పుల బారిన పడే పరిస్థితి వస్తుంది. ఈ నేపథ్యంలో వారికి నెలనెలా పెన్షన్ రూపంలో కొంత ఆర్థిక సాయం అందించడం ద్వారా భారాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.

గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ఈ సాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని అధికారులు చెబుతున్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది నేరుగా ఇళ్లకే వెళ్లి పెన్షన్లు అందించడం వల్ల లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యంగా సాయం పొందుతున్నారు. పింఛన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకత, సమయపాలన పాటిస్తున్నామని అధికారులు తెలిపారు. మొత్తంగా చూస్తే, సామాజిక భద్రతను మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం పేద కుటుంబాలకు కొంత ఊరటనిస్తుంది. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది ఒక ఆర్థిక అండగా మారనుంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన జానీ





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు, వారి ఆరోగ్య చికిత్సల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా గురువారం పంపిణీ చేశారు. ఆపద సమయంలో పేద ప్రజలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు నేరుగా అందేలా నిరంతరం కృషి చేస్తామని జానీ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా బాధ్యత జానీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణు, అమరావతి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పెద్ది బోయిన భూసియా యాదవ్, నెమలికొలి నాయకులు ఎడ్లపల్లి రామ్మోహన్రావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెద్దవడుగూరులో ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా ప్రత్యేక పూజలు



**పెద్దవడుగూరు, మే 14:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పెద్దవడుగూరు, మండల వ్యాప్తంగా గురువారం శ్రీ షిరిడి సాయిబాబా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. బాబాకు ప్రీతిపాత్రమైన రోజు కావడంతో మండల కేంద్రంలోని సాయి మందిరంతో పాటు పరిసర గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా బాబావారి మూలవిరాట్టుకు వేకువజామునే పంచామృత అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించి, పూల మాలలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. భక్తుల నామస్మరణల మధ్య బాబావారికి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. కార్యక్రమం ముగింపులో బాబావారి విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలో ఊరేగిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల పరిధిలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబావారిని దర్శించుకున్నారు.

---

క్యాంటీన్లలో ప్లేట్లు శుభ్రపరిచే విధానం, ఆహారం వడ్డించే ప్రాంతాల్లో పరిశుభ్రత, మినరల్ వాటర్, కూలర్లు, దోమతెరలు, ప్రత్యేక పార్కింగ్ వంటి సదుపాయాలను మంత్రి పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలను నేరుగా అడిగి ఆహారం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ‘అన్న క్యాంటీన్లలో పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరమైన ఆహారం అందిస్తున్నారు. పేదలకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం’ అని అన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రజలు ఎంత కోరినా అన్న క్యాంటీన్లను మూసివేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ల నిర్వహణలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. వారానికి ఒకరోజు మున్సిపల్ కమిషనర్లు స్వయంగా భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 165 శుక్రవారం 15- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## టిడిపి నాయకులకు దివి రవీంద్రనాథ్ పరామర్శ



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గకందుకూరు, నియోజకవర్గం పరిధిలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ సమస్యలతో బాధపడుతున్న విషయం సహచర మిత్రులు ద్వారా తెలుసుకున్న దివి రవీంద్రనాథ్ బుధవారం నివాసాలకు వెళ్లి గురువారం పరామర్శించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కంటికి ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనపరామర్శించారు. వలేటివారిపాలెం మండలం లోని శాఖవరం గ్రామం మాజీ డీలర్ వడ్లమూడి రామకృష్ణ ఇటీవల మోకాలకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు.కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి కొత్తూరి సుధాకర్ ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకొని ఇంటిదగ్గరే విశ్రాంతి తీసుకుంటుండగా ఆరోగ్యము తీరు తెన్నులను గురించి అడిగారు.ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల మల్లికార్జునరావు , ఉన్నం పాండురంగారావు , వడ్డెళ్ళ హరికృష్ణ , ముప్పురాజు శ్రీహరి , మోదడుగు వెంకటేశ్వర్లు , నీలిశెట్టి సుబ్రహ్మణ్యం , వడ్లమూడి శ్రీహరిరావు , కూరాకుల శ్రీనివాసరావు , దాచర్ల శ్రీనివాసరావు లతో కలిసి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజా జీవితం లోకి రావాలని ఆయనఆకాంక్షించారు.

## ఏడిఎంమెజిస్ట్రేట్ ఎన్. నిఖిల్ రెడ్డికువీడ్కోలు



క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,కందుకూరు అడిషనల్ డిస్టిక్ మున్సిప్ మెజిస్ట్రేట్ గా పనిచేసి బదిలీపై వెళుతున్న ఎన్ నిఖిల్ రెడ్డికు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ గురువారం జరిగిశీది. ఈ వీడ్కోలు సభా కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వలేటి శ్రీధర్ నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కందుకూరు బార అసోసియేషన్ లో మెజిస్ట్రేట్ గా మొదటి పోస్టింగ్ పొంది తను పనిచేసిన కాలంలో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి కక్షిదారులకు సమన్యాయం చేసే విధంగా వారించిన ఆఫీసర్ బదిలీ మీద వెళ్ళటం ఎంతో బాధాకరమని ఆయన పనిచేసే ప్రాంతంలో సమర్ధవంతంగా పనిచేస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## బస్సును డీ కొట్టిన లారీ..




క్రైం కౌంటర్ న్యూస్,మే 14: తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ డీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పది మంది గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే దేవరపల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు రాజాంలోని పనసలవలస ప్రాంతానికి చెందిన నారు సాయి అనిల్ కుమార్ (24)గా గుర్తించారు. అతడి కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు శ్రీకాకుళం జిల్లాలోని రాజాం నుంచి విజయవాడ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు.

## అన్నా క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్...



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అన్నక్యాంటీన్ ను జిల్లాకలెక్టర్ ఎం. విజయ సునీత, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలకు వడ్డిస్తూ ఆప్యాయంగా మాట్లాడారు,ఆహార పదార్థాలను ఎలా ఉందని వారిని అడిగి తెలుసుకున్నారు,శుభ్రత నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు....



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.....మార్కాపురం పట్టణ శివారులో ఉన్న డంపింగ్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం. విజయ సునీత , మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు , ఇతర మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్తను శుద్ధి చేస్తున్న ప్రక్రియను వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు....




క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....ఈరోజు పొదిలి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి, రైతులు ఎంతో శ్రమించి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించే అంశంపై అధికారులతో చర్చించడం జరిగింది. రైతులు ఆర్థికంగా నష్టపోకుండా వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరాము. ఈ కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,మార్కాపురం వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు ,రాష్ట్ర కార్యదర్శి కె.వి. రమణారెడ్డి , రైతులు పాల్గొన్నారు...



## బంగారు దుకాణదారులకు సీఐ సూచనలు

క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా.... ప్రకాశం: బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సింగరాయకొండ సీఐ శ్రీహరి సూచించారు. బంగారు దుకాణదారులతో గురువారం సీఐ తమ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. దుకాణాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చూడాలన్నారు. నమ్మకమైన సిబ్బందిని నియమించుకోవాలన్నారు. అనుమానస్పద కదలికల వ్యక్తులను గమనించాలన్నారు....



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.... ఈ రోజు మార్కాపురం పట్టణంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం.విజయ సునీత , జనగణన తొలిదశలో భాగంగా హౌస్ లిస్టింగ్ జరుగుతున్న తీరును స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్ లకు ఎటువంటి పొరపాట్లు లేకుండా జనగణన నిర్వహించాలని సూచించారు. అదే విధంగా ప్రజలు పూర్తి వివరాలు అందజేసి జనగణన సిబ్బందికి సహకరించాలని కలెక్టర్ పట్టణ ప్రజలను కోరారు....

## కలెక్టర్ రాజా బాబును కలిసిన కమిషనర్ వెంకట కృష్ణయ్య

ఒంగోలు క్రైకీ కౌంటర్ ప్రతినిధి, ఒంగోలు నగర కమిషనరుగా బాధ్యతలు చేపట్టిన టి.వెంకట కృష్ణయ్య జిల్లాకలెక్టర్ .పి.రాజాబాబును గురువారంమర్యాదపూర్వకంగా కలిశారు.







క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....మార్కాపురం పట్టణ లో. నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ అల్తాఫ్ హుస్సేన్ ,ని మరియు టౌన్ ఎస్సై శ్రీ విశ్వనాధ్ రెడ్డి ,ని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ హరూను ,ని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ తిరుమల శెట్టి వీరయ్య , వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి అభినందనలు తెలియజేసినారు...

## మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్న ఆదేశాల మేరకు విగ్నేష్ రెడ్డ




క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.... సహకారంతో పొదిలి పట్టణం బీసీ కాలనీ లొ గత 20 రోజులుగా సాగర్ పైపులు పగిలిపోవడంతో మంచి నీళ్ల కోసం ఇబ్బంది రావటంతో పదో వార్డు కన్వీనర్ జంగం కొండయ్య దృష్టికి పోవడంతో ఈ విషయం జంగం కొండయ్య , కూటమి నాయకులు నారాయణరెడ్డి అన్న , దృష్టికి తెలియజేయడంతో వెంటనే స్పందించి నగర పంచాయతీ ఏఈ ,కి కమిషనర్ ,కి చెప్పి వెంటనే సమస్య పరిష్కరించాలని తెలిపారు వార్డు కన్వీనర్ జంగం కొండయ్య కూటమి నాయకులు దగ్గరుండి మునిసిపల్ సిబ్బందితో పనులను ప్రారంభించి పైప్ లైన్లను బాగు చేయించి సమస్యను పరిష్కరించారు. వార్డులోని ప్రజలు వార్డ్ కన్వీనర్ జంగం కొండయ్య ,ని కూటమి నాయకులను అభినందించారు...

## డేటా సెంటర్‌తో సింహాచలం గుడికి ఏటా 26 కోట్ల ఆదాయం




క్రైం కౌంటర్ న్యూస్,మే 14: విశాఖ సమీపంలోని అడవివరం వద్ద సింహాచలం దేవస్థానం నుంచి తీసుకున్న భూముల్లో హైపర్ స్కేల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన పర్యావరణ అనుమతుల కోసం గూగుల్ సంస్థ దరఖాస్తు చేసింది. ఇక్కడ గూగుల్‌కు 160 ఎకరాలు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం దేవస్థానానికి లీజు కింద ఏడాదికి రూ.26.45 కోట్లు ఇవ్వడానికి అంగీకరించింది. దీంతో పాటు విశాఖ జిల్లా ఆనందపురం తర్లువాడలో 266.6 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఏపీఐఐసీకి చెందిన 174.8 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే. తర్లువాడలో డేటా సెంటర్ నిర్మాణానికి గత నెల 28న సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. అక్కడ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రాంబిల్లిలో డేటా సెంటర్ నిర్మాణానికి అవసరమైన అనుమతులకు దరఖాస్తు చేశారు.

# గడచిన 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు: లోకేశ్



క్రైం కౌంటర్ న్యూస్,మే 14: ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని మంత్రి లోకేశ్ తెలిపారు. గడచిన 23 నెలల్లో 800 కీలక ప్రాజెక్టులకు సంబంధించి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ఇవి సాకారమైతే యువతకు 24 లక్ష ల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పనలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) పాత్ర అత్యంత కీలకమన్నారు. ఎంఎస్ఎంఈలకు మూలధన మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ), ఏపీ ఎంఎ?సఎంఈ డెవల్‌పమెంట్ కార్పొరేషన్, సీఐఐ సంయుక్తంగా బుధవారం విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ ఐపీవో అవగాహన సదస్సులో లోకేశ్ ప్రసంగించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలనే ఏకైక ఎజెండాతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ, ఫార్మా రంగాలను ఏవిధంగా అభివృద్ధి చేశారో.. అదే తరహాలో ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు టీమ్‌వర్క్‌తో పని చేస్తున్నామని చెప్పారు. లోకేశ్ ఏం చెప్పారంటే..

గూగుల్ సెంటర్లు.. ఎకోసిస్టమ్: చంద్రబాబు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్‌లాగా ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. గూగుల్ రూ.1.35 లక్షల కోట్లు, ఆర్సెలార్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలూ వస్తున్నాయి. పుట్టపర్తిలో ప్రపంచ శ్రేణి ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్-ఫ్లయిట్ టెస్టింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు కానుంది. విశాఖ నగరానికి అనేక కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పటికే గూగుల్ రాగా.. త్వరలో ఇంకో సంస్థ భారీ పెట్టుబడులతో వస్తోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కావడంతోనే సీమకు క్యారియర్ కంపెనీ వచ్చింది. గూగుల్ డేటా సెంటర్ నిర్వహణకు భారీస్థాయిలో కూలింగ్ సిస్టమ్స్ అవసరం. ఆ అవసరాన్ని తీర్చేందుకు క్యారియర్ శ్రీసిటీలో పెట్టుబడులు పెడుతోంది. దీనినే మల్టీప్లయర్ ఎఫెక్ట్ అంటారు. పారిశ్రామికవేత్తలకు ఏ కష్టం వచ్చినా నేను మెసేజ్ దూరంలోనే ఉంటా.

క్లస్టర్ల ఏర్పాటుతో అభివృద్ధి వికేంద్రీకరణ

'ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ' మా ప్రభుత్వ విధానం. 2047 నాటికి ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనేది లక్ష్యం. దానికోసం రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చే శాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్నాం. మాకు గూగుల్ ఎంత ముఖ్యమో.. రూ.50 లక్షల టర్నోవర్ కలిగిన ఎంఎస్ఎంఈ యూనిట్ అంతే ముఖ్యం. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. అవి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు కావాలి. అందుకే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూ యింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తూ.. ప్రతి ఎంఎస్ఎంఈకి అనుమతులు, రాయితీలను సరళీకృతం చేస్తున్నాం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ) ద్వారా చిన్న కంపెనీలు పెద్ద సంస్థలుగా ఎదిగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఎన్ఎస్ఈలో 723 కంపెనీలు లిస్టయి.. రూ.22,415 కోట్ల నిధులు సమీకరించాయి. అందులో 158 సంస్థలు మెయిన్ బోర్డు కు చేరాయి. ఏపీ నుంచి ఇప్పటి వరకు 3 సంస్థలు ఎన్ఎ?సఈలో లిస్టయి.. రూ.100 కోట్లు సమీకరించాయి. వచ్చే మూడు నెలల్లో కనీసం 100 కంపెనీలు లిస్ట్ కావాలి.

యువగళం ప్రేరణ..

రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యానికి నా 'యువగళం' పాదయాత్రే ప్రేరణ. ఒక రోజు పెనుగొండలో కియా మోటార్స్ వద్ద సెల్ఫీ దిగేందుకు దారుణమైన ఎండలో 23 కిలోమీటర్ల దూరం నన్ను జాతీయ రహదారిపై నడిపించారు. అక్కడే కియా అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న పద్మావతి అనే చెల్లి నాతో కలిసి నడిచింది. కియా, అనుబంధ పరిశ్రమలు రాకముందు ఆమె గృహిణి. ఆయా సంస్థలు వచ్చిన తర్వాత కుటుంబ సభ్యులను ఒప్పించి ఉద్యోగంలో చేరింది. నెలకు రూ.30 వేలు సంపాదిస్తోంది. ఆమె కథ విన్న తర్వాత నాకు ఉద్యోగాల కల్పన ఎంత ముఖ్యమో అర్థమైంది. అప్పుడే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం పుట్టింది. కూటమి మ్యానిఫెస్టోలో ఇచ్చిన 'సూపర్ 6' హామీల్లో ఇదే మొదటిది.

లిస్టయితే అపార అవకాశాలు: ఎన్ఎస్ఈ సీఈవో

ఎంఎ?సఎంఈలు స్టాక్ మార్కెట్‌లో లిస్టయితే నిధుల సమీకరణ మాత్రమే కాకుండా ఆ కంపెనీల విలువ పెరుగుతుందని ఎన్ఎస్ ఈ ఎండీ, సీఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ అన్నారు. లిస్టింగ్ కంపెనీలకు ఉచిత ప్రచారం లభించడంతోపాటు వ్యాపార విస్తరణ, వారసత్వ ప్రణాళికలకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. విజయవాడలో ఉన్న ఎన్ఎ?సఈ ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు రాష్ట్రంలో కొత్త కార్యాలయాలను ఏర్పా టు చేస్తామని తెలిపారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం వినూత్నమైన చర్యలు చేపడుతోందని చెప్పారు.

# 'యాపిల్' స్విఫ్ట్ స్టూడెంట్ చాలెంజ్‌లో విశాఖ యువకుడి సత్తా



క్రైం కౌంటర్ న్యూస్,మే 14: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు యాపిల్ సంస్థ ఏటా నిర్వహించే 'స్విఫ్ట్ స్టూడెంట్ చాలెంజ్-2026'లో నగరానికి చెందిన యువకుడు సత్తాచాటాడు. గీతం యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న మానస్ మళ్లా... విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు 'స్టెమ్ క్వెస్ట్' అనే వినూత్న యాప్‌ను డిజైన్ చేశారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో రూపొందించిన ఈ పర్సనలైజ్డ్ లెర్నింగ్ యాప్.. యాపిల్ దృష్టిని ఆకర్షించింది. ఈ చాలెంజ్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది పాల్గొనగా యాపిల్ ఎంపిక చేసిన టాప్-15 ఉత్తమ ఆవిష్కరణల్లో మానస్ డిజైన్ చేసిన 'స్టెమ్ క్వెస్ట్' యాప్ కూడా చోటు దక్కించుకుంది. అలాగే భారత్ నుంచి ఎంపికైన ఏకైక ఆవిష్కరణ మాన్‌సదే కావడం విశేషం. ఈ మేరకు జూన్ 6 నుంచి 13 వరకు అమెరికాలోని కాలిఫోర్నియాలో నిర్వహించే 'వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్'కు హాజరుకావాలని యాపిల్ సంస్థ నుంచి మాన్‌సకు ఆహ్వానం అందింది. జూన్ 9న ఆ సంస్థ సీఈవో టిమ్ కుక్‌తో భేటీ అయ్యే అవకాశం కల్పించింది. ఈ సమావేశంలో యాప్‌ను మరింతగా అభివృద్ధి చేసి ఎలా ముందుకు తీసుకువెళ్లాలి, విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుంది అనే వివరాలను టిమ్ కుక్‌తో మానస్ పంచుకునే అవకాశం ఉంది.

యాప్ పనిచేస్తుందిలా...

సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ , మేథమెటిక్స్ (స్టెమ్) సబ్జెక్టులను అర్థమయ్యేలా వినూత్న పద్ధతుల్లో వివరించడమే ఈ స్టెమ్ క్వెస్ట్ యాప్ ప్రధాన ఉద్దేశం. ఈ సబ్జెక్టులు నేర్చుకోవడంలో ఎంతోమంది తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. వారిలో భయాన్ని తగ్గించి, యానిమేటెడ్ క్యారెక్టర్ల సాయంతో సులువుగా నేర్చుకునేలా యాప్‌ను తీర్చిదిద్దారు. యాప్ ఓపెన్ చేయగానే ఈ నాలుగు సబ్జెక్టుల ఆప్షన్స్ కనిపిస్తాయి. వాటిలో ఏదో ఒక దానిని ఎంపిక చేసుకుని వీడియో కాల్ చేయవచ్చు. నచ్చిన భాషలో యానిమేటెడ్ క్యారెక్టర్‌తో ఇంటరాక్ట్ అవుతూ ఆయా సబ్జెక్టులు నేర్చుకోవచ్చు. యానిమేటెడ్ క్యారెక్టర్ చెప్పే అంశాలు విద్యార్థికి అర్థమవుతున్నదీ, లేనిదీ వారి ముఖ కవళికలను బట్టి గుర్తించేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా యాప్‌ను డిజైన్ చేశారు. ఒకవేళ విద్యార్థికి అర్థం కాలేదని భావిస్తే.. స్పష్టత వచ్చేంత వరకూ ఇది నేర్పుతుంది. ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దిన ఈ యాప్ 72 భాషల్లో సేవలందిస్తుంది.

ఒత్తిడిని అధిగమించేందుకు

ఐఐటీకి ప్రిపరేషన్ సమయంలో నా స్నేహితుడు ఆత్మహత్యకు యత్నించాడు. అలాంటివారు దేశవ్యాప్తంగా ఎంతోమంది ఉంటారని అర్థమైంది. దీనికి పరిష్కారం చూపించాలనుకున్నాను. బీటెక్‌లో చేరిన తర్వాత ఈ కాంటెస్ట్ గురించి తెలుసుకుని పూర్తిస్థాయిలో దృష్టిసారించి ఈ యాప్‌ను డిజైన్ చేశాను. 2023లో ఐఐటీ హైదరాబాద్ బిల్డ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ఆవిష్కరణకు రూ.2 లక్షల వరకు సాయం చేసింది. ఇప్పుడు అమెరికా వెళ్లేందుకు గీతం కాలేజీ ఆర్థిక సహకారం అందిస్తోంది. అక్కడ యాపిల్ ఇంజనీర్లతో వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. అనంతరం యాప్‌ను పూర్తిగా అందుబాటులోకి తీసుకొచ్చి మార్కెట్‌లో విడుదల చేస్తాం. ఇంటర్నెట్ కనెక్షన్ లేకున్నా.. ఆఫ్‌లైన్‌లో కూడా దీన్ని వినియోగించవచ్చు. అమ్మ లక్ష్మీ గృహిణి, నాన్న రామారావు గీతం విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్. తల్లిదండ్రులు, ప్రొఫెసర్ల సహకారం మరువలేను.

# ఇక అతని గురించి మాట్లాడటానికి ఏముంటుంది?



క్రైం కౌంటర్ న్యూస్,మే 14: రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న నేను రాజ్యాంగానికి అనుగుణంగానే మాట్లాడుతున్నానని రాజకీయంగా మాట్లాడటం లేదని ఏపీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. బుధవారం పశ్చి మ గోదావరి జిల్లా కాళ్ళ మండలం పెద అమిరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'మహాసేన రాజేశ్ నాపై పెట్టిన పోస్ట్‌ను చూశా. జగన్మోహన్‌రెడ్డిని ఇప్పటివరకు ఆర్ఆర్ఆర్ ఎందుకు ఒక్క మాట కూడా అనలేదని రాజేశ్ ప్రశ్నించాడు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన చేసిన రుణాలు, దారుణాల కోసం మాట్లాడాను. ఎలక్షన్‌లో జగన్ దారుణంగా ఓడిపోయారు. చంద్రబాబు సీఎం అయ్యారు. ఇంకా నేను జగన్‌పై మాట్లాడటానికి ఏముంటుంది? విజయసాయిరెడ్డి నిమిత్తమాత్రుడు.. ఎవరో మాట్లాడిస్తే మాట్లాడాడు. పవన్ కల్యాణ్, చంద్రబాబులతో నాకున్న బంధాన్ని విడదీయాలని కొందరు చూస్తున్నారు. అది ఎప్పటికీ సాధ్యం కా దు. ఆకివీడు ఘటనలో నావైపు న్యాయం ఉంది కాబట్టి కోర్టు న్యాయం చేసింది' అని తెలిపారు.

# ఆటిజం బాధిత బాలికపై లైంగిక వేధింపులు



క్రైం కౌంటర్ న్యూస్,మే 14:ఆటిజంతో బాధపడుతున్న 16 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడైన స్కూల్ ప్రిన్సిపాల్ సాంబశివరావుకు హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ విజయవాడ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మొదటి బెయిల్ పిటిషన్, రెండవ పిటిషన్ మధ్య పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు లేనప్పటికీ పోక్సో ప్రత్యేక కోర్టు బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టింది. తీర్పు ప్రతి అందిన 3 రోజుల్లో సంబంధిత కోర్టు ముందు లొంగిపోవాలని నిందితుడికి స్పష్టం చేసింది. లొంగిపోని పక్షంలో నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపించాలని పోలీసులకు ఆదేశించింది. మరోవైపు ఈ వ్యవహారాన్ని హైకోర్టు సీజే ముందు ఉంచాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఇటీవల తీర్పు ఇచ్చారు. ఆటిజంతో బాధపడుతున్న తన మనవరాలు, మైనర్ బాలికను విజయవాడలోని ఓ ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ సాంబశివరావు లైంగికంగా వేధించారని బాధితురాలి అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నిందితుడిపై పోక్సో, బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు మార్చి 12న అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. బెయిల్ కోసం నిందితుడు దరఖాస్తు చేసుకోగా మార్చి 18న ట్రయల్ కోర్టు దానిని తిరస్కరించింది. వారం రోజుల్లో మార్చి 26న నిందితుడు రెండో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఏప్రిల్ 8న బెయిల్ మంజూరు చేస్తూ విజయవాడ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో నిందితుడి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ బాధితురాలి అమ్మమ్మ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున న్యాయవాదులు వీవీ సతీష్, కె.ఐశ్వర్య చౌదరి వాదనలు వినిపించారు. మొదటి బెయిల్ పిటిషన్ను రద్దు చేసిన తరువాత పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకున్నా ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. మహిళా ఇన్‌స్పెక్టర్‌కు బాధితురా లు ఇచ్చిన వాంగ్మూలాన్ని ప్రత్యేక కోర్టు విస్మరించిందని తెలిపారు. కోర్టులో ఉన్న బాధితురాలు తనపై నిందితుడు పాల్పడిన లైంగిక వేధింపులను నేరుగా వివరించినప్పటికీ పరిగణలోకి తీసుకోలేదన్నారు. నిందితుడి బంధువులు బాధితురాలి ఇంటికి వచ్చి కేసు వెనక్కి తీసుకోవాలని కుటుంబ సభ్యులను బెదిరించారన్నారు. ఈ విషయంలో కేసు కూడా నమోదైందని కోర్టుకు నివేదించారు. ఈ వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు. పిటిషనర్ పై ఆరోపణల తీవ్రత, బాధితురాలి మానసికస్థితి, మొదటి బెయిల్ పిటిషన్ రద్దు తరువాత పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకున్నా రెండో పిటిషన్‌ను అనుమతించడం, బాధితురాలి కుటుంబాన్ని బెదిరించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని బెయిల్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# వైసీపీ ఎమ్మెల్సీ బెయిల్ రద్దు చేసిన కోర్టు



క్రైం కౌంటర్ న్యూస్,మే 14: దళితుడైన తన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు కోర్టు షాకిచ్చింది. గతంలో ఆయనకు ఇచ్చిన బెయిల్‌ను రద్దుచేసిం ది. హత్య కేసులోని సాక్షులకు బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడినట్లు తేలడంతో రాజమహేంద్రవరంలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. డ్రైవర్ హత్య కేసులో సాక్షులను అనంతబాబు, ఆయన అనుచరులు భయభ్రాంతులకు గురిచేశారని ఇటీవల కాకినాడ రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం.. కొన్ని రోజుల కిందట ఆయన్ను పోలీసులు అరెస్టుచేయడం.. కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్నారు. అనంతబాబు సాక్షులను భయపెడుతున్నారని.. ఆయన బెయిల్‌ను తక్షణమే రద్దుచేయాలని ప్రముఖ న్యాయవాది, ఈ హత్య కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు జిల్లా కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి సంబంధించి బుధవారం ఇరుపక్షాల వాదనలు ఆలకించిన కోర్టు.. అనంతబాబుకు గతంలో మంజూరుచేసిన బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

# తప్పనిసరిగా హాజరవ్వాల్సిన సిబ్బంది మినహా మిగిలిన అందరికీ వర్తింపు

క్రైం కౌంటర్ న్యూస్,మే 14:వర్క్ ఫ్రమ్ హోం'.. కరోనా మహమ్మారి నివారణ చర్యల్లో భాగంగా తొలిసారి తెరపైకి వచ్చింది! ఉద్యోగులు ఆఫీసుకు వెళ్లకుండా ఇంటి నుంచే పనిచేసే విధానమిది! ఆ మాట ఇప్పుడు మరోసారి వినిపిస్తోంది. నాడు కరోనా నివారణకు ఐటీ, ప్రైవేటు కంపెనీలు అమలు చేయగా... ఇప్పుడు పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన సంక్షోభం నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. డీజిల్, పెట్రోల్ వినియోగం తగ్గించేందుకు వర్క్ ఫ్రమ్ హోంతో పాటు హైబ్రిడ్ విధానం అమలు దిశగా అడుగులు వేస్తోంది. టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌లకూ ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తోంది. డీజిల్, పెట్రోల్ వినియోగం తగ్గిద్దామని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునివ్వడంతో పాటు స్వయంగా ఆచరణాత్మక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ తన కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించగా.. సీఎం చంద్రబాబు సైతం తన కాన్వాయ్‌ను సగానికి కుదిస్తున్నట్లు ప్రకటించారు. అంతేగాక మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు వాహనాలను సగానికి తగ్గించాలని ఆదేశించారు.



ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్క్ ఫ్రమ్ హోంను ప్రోత్సహించాలని, ప్రభుత్వ ఉద్యోగులకూ వర్తించే పరిస్థితులు వస్తాయని సీఎం అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు అధికారవర్గాలు తెలిపాయి. దీనిపై మార్గదర్శకాలను రూపొందించాల్సి ఉందని చెబుతున్నారు. తప్పనిసరిగా భౌతికంగా కార్యాలయాలకు రావాల్సిన ఉద్యోగులు.. ఇంటి నుంచి కూడా పనిచేసేందుకు వీలున్న ఉద్యోగులు ఎవరెవరన్నది విభజించాల్సి ఉందని అంటున్నారు. వీలున్న వారికి వర్క్ ఫ్రమ్ హోం అమలు చేయడంతో పాటు ఒకరోజు ఇంటి నుంచి, మరో రోజు ఆఫీసుకు వచ్చి పని చేసేలా హైబ్రిడ్ విధానాన్నీ ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌లకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అధికారులు కార్యాలయాలకు రావాల్సిన అవసరం ఉండదని, దీంతో ఇంధన వినియోగం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. గురువారం జరిగే క్యాబినెట్ భేటీలో పొదుపు అంశాలు, వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించిన తర్వాత ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం ప్రకటించే అవకాశముందని అధికారులు తెలిపారు.

నేడు క్యాబినెట్ సమావేశం

రాష్ట్ర మంత్రిమండలి సమావేశం గురువారం ఉదయం సచివాలయంలో జరగనుంది. ఇంధన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలతో పాటు మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించిన రూ.2లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపనున్నారు.

ఇక సీఎం కాన్వాయ్ సగమే

పెట్రోల్, డీజిల్ ఉత్పత్తుల వాడకం తగ్గించాలన్న ప్రధాని మోదీ సూచన మేరకు సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కాన్వాయ్‌లోని వాహనాలను కుదించాలని ఆదేశించారు. జిల్లా పర్యటనల్లో కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని సూచించారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో జరిగిన భేటీలో ఈ విషయం స్పష్టం చేశారు. మంత్రులు, ఇతర వీఐపీలు సైతం సాధ్యమైనంత తక్కువ వాహనాలు వినియోగించేలా చూడాలని ఆదేశించారు. 50 శాతం వాహనాల తగ్గింపును అన్ని స్థాయిల్లోనూ అమలయ్యేలా చూడాలన్నారు. దేశ ప్రయోజనాల విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సీఎం కోరారు. మరిన్ని కీలక విధాన నిర్ణయాలు గురువారం క్యాబినెట్‌లో చర్చించి ప్రకటించనున్నట్లు తెలిపారు.

పవన్ కాన్వాయ్‌లోనూ కుదింపుప్రధాని మోదీ పిలుపునకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ఆదేశాలిచ్చారు. జిల్లా పర్యటనల్లోనూ కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను సగానికి కుదించాలని నిర్ణయించారు.

పొదుపుతోనే ఆర్థిక స్థిరత్వం: సీఎం

పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం సాధించగలమని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని పిలుపునిచ్చారు. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. గుంటూరు జిల్లా నిడమర్రులో బుధవారం జరిగిన బొల్లినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(బైసర్) శంకుస్థాపన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రధాని ప్రకటించిన 8 పొదుపు అంశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. 'వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి. ప్రభుత్వంలో ఈ విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి' అన్నారు. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలన్న ప్రధాని సూచనపై ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ప్రజలు స్వదేశంలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందన్నారు. 'నా దేశం నా బాధ్యత' అనే ఆలోచన ప్రజలంతా చేయాలని సీఎం సూచించారు. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని సూచించారని, దాన్ని కూడా ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.

# శ్రీసత్యసాయి జిల్లాలో అతిపెద్ద ఏరోస్పేస్ సెంటర్



క్రైం కౌంటర్ న్యూస్,మే 14:భవిష్యత్తులో భారత వైమానిక పోరాటానికి వెన్నెముకగా నిలిచే అధునాతన యుద్ధ విమానాల ఉత్పత్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఖ్యాతి గడించనుంది. తొలిదశలో రూ.15 వేల కోట్లు పెట్టుబడితో పుట్టపర్తిలో అత్యాధునిక ఐదో తరం అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) తయారీ కేంద్రం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. డీఆర్‌డీవో ఆధ్వర్యంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) చేపడుతున్న ఈ భారీ ప్రాజెక్టుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. పుట్టపర్తిలోని సత్యసాయి విమానాశ్రయం రన్ వేకి అనుసం?ధానంగా బ్రహ్మణపల్లికి వెళ్లే రహదారి నుంచి పుట్టపర్తి–కోడూరు జాతీయ రహదారి మీదుగా బీడుపలి వరకూ ఈ పరిశ్రమ కోసం భూములు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలైన ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీవో ఈ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నాయి. ఇక్కడ స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఐదోతరం అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ కంబాట్ ఎయిర్‌క్ష?ఫ్టులను ఉత్పత్తి చేస్తారు. భారత వైమానిక, నౌకాదళాం కోసం వీటిని తయారు చేస్తున్నారు. యుద్ధ విమానాల అసెంబ్లింగ్, ఆన్‌గ్రౌండ్ టెస్టింట్‌ను ఇక్కడే నిర్వహిస్తారు. 2029 నాటికి ప్రయోగ నమూనాలను అందుబాటులోకి తీసుకురావాలని రక్షణ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

# భాగస్వామ్య పక్షాలతో మంత్రి అచ్చెన్న చర్చలు

క్రైం కౌంటర్ న్యూస్,మే 14: రొయ్యల దాణా ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. ఈమేరకు మంత్రి అచ్చెన్నాయుడు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. దాణా ధరలను అమాంతం పెంచుతూ కంపెనీలు నిర్ణయించడంతో రైతులు గగ్గోలు పెట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దాణా తయారీ సంస్థలు, రైతు ప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు. అనంతరం స్పందించిన రొయ్యల దాణా తయారీ కంపెనీల ప్రతినిధులు... పెంచిన దాణా ధరలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేశారు. రైతులు, దాణా తయారీ కంపెనీలు, అధికారులతో 15న ఉమ్మడి సమావేశం నిర్వహించనున్నట్లు అచ్చెన్న తెలిపారు. మరోవైపు సీఎం చంద్రబాబు ఇదే విషయంపై కేంద్రం జోక్యాన్ని కోరుతూ బుధవారం మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. 'ఆక్వా రైతులపై రొయ్యల దాణా ధరల భారాన్ని తగ్గించాలి. దాణా తయారీకి వినియోగించే ముడి పదార్థాల ధరల నియంత్రణకు చొరవ తీసుకోవాలి. ధరల పర్యవేక్షణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి' అని చంద్రబాబు తన లేఖలో కోరారు.



# వైసీపీ విద్వేష రాజకీయాలకు కాలం చెల్లింది: ఎంఏ షరీఫ్



క్రైం కౌంటర్ న్యూస్,మే 14: : అధికారం కోల్పోయిన కక్షతో వైసీపీ నేతలు ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ఆరోపించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కడప ఆల్మాస్ సెంటర్ వివాదం వెనుక వైసీపీ కుట్రలు ఉన్నాయి. రాజకీయ లబ్ధి కోసమే మత విద్వేషాలు సృష్టించేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారు. ఇలాంటి విద్వేష రాజకీయాలకు కాలం చెల్లింది. వైసీపీ నాయకుల మాటలు నమ్మి అతి ఉత్సాహం ప్రదర్శించిన అమాయకులు ఇప్పుడు కేసుల్లో ఇరుక్కుపోయారు' అని తెలిపారు.

## సినిమా



# కమెడియన్ రాజబాబుతో ఇండస్ట్రీకి వచ్చాడు..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎంతోమంది కమెడియన్లు వచ్చారు, వెళ్లారు. కానీ కొందరు మాత్రమే తమ విలక్షణమైన రూపంతో, మేనరిజంతో ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వారిలో చిడతల అప్పారావు ఒకరు. కోల ముఖం, బక్కపల్చటి శరీరం, చూడగానే నవ్వు తెప్పించే ఆకారం ఆయన సొంతం. ఆయన తెరపై కనిపిస్తే చాలు, థియేటర్లలో నవ్వుల పువ్వులు పూయాల్సిందే. రాజమండ్రిలో పుట్టిన అప్పారావు నటనపై మక్కువతో మద్రాసు రైలెక్కినప్పుడు ఆయనతో పాటు రాజబాబు, జయకృష్ణ లాంటివారు కూడా ఉన్నారు. రాజబాబు అతి తక్కువ కాలంలోనే స్టార్ కమెడియన్ అయిపోగా, అప్పారావు మాత్రం చిన్న చిన్న పాత్రలకే పరిమితం కావాల్సి వచ్చింది. అయినప్పటికీ, ఏనాడూ ఆయన తన స్థాయి గురించి బాధపడలేదు.చిడతల అప్పారావు వ్యక్తిత్వం చాలా గొప్పది. ఆయనకు మొహమాటం ఎక్కువ. పారితోషికం విషయంలో ఎప్పుడూ పేచీ పెట్టేవారు కాదు. ఎవరు ఎంత ఇస్తే అంత తీసుకునేవారు. కేవలం నటనపైనే ఆధారపడితే బతకడం కష్టమని భావించి, ఆయన మేకప్ విభాగంలో కూడా పనిచేశారు. ఎంతోమంది నటీనటులకు మేకప్ వేస్తూ, ఖాళీ లేకుండా కష్టపడేవారు. 1951లో 'పెంకి పిల్ల' సినిమాతో మొదలైన ఆయన ప్రస్థానం కొన్ని వందల సినిమాల వరకు సాగింది. రాజేంద్ర ప్రసాద్‌తో ఆయన పండించిన కామెడీని ఎవరూ మర్చిపోలేరు. ముఖ్యంగా ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన దాదాపు అన్ని సినిమాల్లో అప్పారావుకి మంచి పాత్రలు దక్కేవి. ఆయన కేవలం నటుడే కాదు, గొప్ప దానశీలి కూడా. తన దగ్గరకు సాయం కోసం ఎవరు వచ్చినా లేదనకుండా తన వద్ద ఉన్నంతలో ఎంతో కొంత ఇచ్చి పంపేవారు. తోటి కళాకారులు ఇబ్బందుల్లో ఉంటే తన జేబులో నుంచి డబ్బులు తీసి ఇచ్చే మనసు ఆయనది. అభిమానులు ఫోటోల కోసం వస్తే, ఎంత ఒత్తిడిలో ఉన్నా వారితో సరదాగా జోకులు వేస్తూ భోజనం పెట్టి పంపేవారు. అప్పారావుకి రాజబాబు లాగే ఇద్దరు భార్యలు. మొదటి భార్య మరణానంతరం దుర్గని వివాహం చేసుకున్నారు.అయితే, విధి చాలా విచిత్రమైనది. అందరినీ నవ్వించిన ఆ మనిషి చివరి రోజుల్లో క్యాన్సర్ బారిన పడ్డారు. ఆర్థికంగా అంతగా వెనకేసుకోకపోవడంతో ఇండస్ట్రీలోని వారు ఆయనకు అండగా నిలిచారు. చలాకీగా నవ్వుతూ ఉండే మనిషి వ్యాధి వల్ల పూర్తిగా చిక్కిపోవడం చూసి అప్పట్లో అందరూ కన్నీరు పెట్టుకున్నారు. సుమారు 50 ఏళ్ల పాటు చిత్ర పరిశ్రమకు సేవ చేసిన ఆయన, చెప్పుకోదగ్గ ఆస్తులేమీ సంపాదించకపోయినా, పది మంది అభిమానాన్ని మాత్రం సంపాదించుకున్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన పాత్రలు నేటికీ మనల్ని నవ్విస్తూనే ఉంటాయి. అప్పారావు జీవితం మనకు నేర్పే పాఠం ఒక్కటే.. ఉన్నంతలో తృప్తిగా బతకడం, తోటి వారికి సాయం చేయడం.



# పొరబాటున ముట్టుకున్నారో మటాషంతే!

మామిడి పండ్లు సాధారణంగా ఆరోగ్యానికి మేలు చేసేవే. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే కొంత మందికి మామిడి పండ్లు తినడం ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి అలెర్జీ సిండ్రోమ్, మధుమేహం, జీర్ణ సమస్యలు వంటి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లను వైద్యాల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే..

నోటి అలెర్జీ సిండ్రోమ్

కొంతమందికి పుప్పొడి అలెర్జీ ఉంటుంది. అంటే మామిడి పండ్లు తిన్న తర్వాత వారి నోరు దురదగా అనిపించడం, బొబ్బలు, గొంతు నొప్పి, పెదవుల సమస్యలు వస్తాయి. పుప్పొడి అలెర్జీ ఉన్నవారు మామిడి పండు తినే ముందు నిపుణుడిని సంప్రదించాలి. ఒకవేళ పొరపాటున తింటే చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. అందువల్ల ఈ సమస్య ఉన్నవారు మామిడి పండ్లకు, మామిడి చెట్లకు దూరంగా ఉండాలి.


మధుమేహం

మామిడి పండ్లలో సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లు తింటే వారి రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల, వారు మామిడి పండ్లను తక్కువ పరిమాణంలో, సరైన సమయంలో తినడం ఉత్తమం. ఒకవేళ మీకు మామిడి పండ్లను ఎక్కువగా తినాలనిపిస్తే తప్పకుండా వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.జీర్ణ సమస్యలు

జీర్ణ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు ఏమి తిన్నా వారికి గ్యాస్ట్రైటిస్ వస్తుంది. వారు ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్‌తో బాధపడతారు. తీపి పదార్థాలు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలుగుతుంది. వారు కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలతో కూడా బాధపడతారు. అందువల్ల ఈ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లకు దూరంగా ఉండటం మంచిది.

మెడిసిన్‌తో ప్రతిచర్యలు

మామిడి పండ్లలో ఫ్యూరనోకౌమరిన్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇది కాలేయ సమస్యలు ఉన్నవారికి లేదా ఇతర అనారోగ్య సమస్యలకు మందులు తీసుకుంటున్న వారికి



ఇబ్బంది కలిగించవచ్చు. మీరు ఏవైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు మందులు వాడుతున్నట్లయితే, మామిడి పండ్లు తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఎక్కువగా మామిడిపండ్లు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలగవచ్చు. గ్యాస్ కలిగించే ఆహార పదార్థాలతో పాటు మామిడిపండ్లు తినడం వల్ల తీవ్రమైన కడుపు సమస్యలు వస్తాయి. కాబట్టి, ఒకేసారి ఎక్కువగా మామిడిపండ్లు తినవద్దు. కానీ మీరు వాటి రసం తీసి తాగవచ్చు. చక్కెర లేకుండా కేవలం రసం తాగడం మంచిది కాదు. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మామిడిపండ్లు తినాలా వద్దా అనే దాని గురించి వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.

గమనిక: ఇక్కడ అందించిన సమాచారం, పరిష్కారాలు సాధారణ జ్ఞానంపై ఆధారపడి ఉన్నాయి. మేము వాటిని ఆమోదించడం లేదు. దయచేసి వాటిని అనుసరించే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించండి.

# వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?




తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

# సీఎస్‌కే దిగ్గజాన్ని ఎంచుకున్న బీసీసీఐ




భారత క్రికెట్ నియంత్రణ మండలి దేశీయ క్రికెట్ అభివృద్ధి కోసం మరో కీలక అడుగు వేసింది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఇప్పుడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ )లో కోచింగ్ బాధ్యతల కోసం 10 మంది భారత మాజీ క్రికెటర్లను ఎంపిక చేసింది. ఈ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ పేసర్, ధోనీ నమ్మకస్థుడైన లక్ష్మీపతి బాలాజీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. విదేశీ కోచ్‌ల విధానానికి స్వస్తి పలికి, స్వదేశీ నిపుణులకే పెద్దపీట వేయాలని బీసీసీఐ నిర్ణయించుకుంది. గతంలో ఆస్ట్రేలియాకు చెందిన ట్రాయ్ కూలీ ఇక్కడ బౌలింగ్ కోచ్‌గా ఉండేవారు. ఆయన పదవీకాలం ముగిసిన తర్వాత ఇంగ్లాండ్ కోచ్ స్టెఫాన్ జోన్స్‌తో బీసీసీఐ చర్చలు జరిపింది. అయితే కొన్ని కారణాల వల్ల ఆ డీల్ కుదరలేదు. దీంతో భారత ఆటగాళ్లకు మన దేశ పరిస్థితులు బాగా తెలిసిన మన కోచ్‌లే బెటర్ అని భావించిన బోర్డు, కేవలం భారతీయులనే నియమించాలని ఫిక్స్ అయింది. లక్ష్మీపతి బాలాజీతో పాటు పంజాబ్ కింగ్స్ మాజీ పేసర్ వి.ఆర్.వి సింగ్ కూడా బౌలింగ్ కోచ్‌ల జాబితాలో ఉన్నారు.

లక్ష్మీపతి బాలాజీకి ఐపీఎల్‌లో ఘనమైన చరిత్ర ఉంది. ఐపీఎల్ తొలి సీజన్‌లోనే సీఎస్‌కే తరఫున హ్యాట్రిక్ వికెట్లు తీసి రికార్డు సృష్టించిన బాలాజీ, ఎంఎస్ ధోనీకి అత్యంత నమ్మకమైన బౌలర్‌గా గుర్తింపు పొందారు. కేవలం ఆటగాడిగానే కాకుండా, 2018 నుండి 2022 వరకు చెన్నై సూపర్ కింగ్స్‌కు బౌలింగ్ కోచ్‌గా కూడా పనిచేశారు. ఆయనకున్న ఈ అనుభవం భారత్‌లోని యువ బౌలర్లను తీర్చిదిద్దడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని బీసీసీఐ నమ్ముతోంది.కేవలం బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాలకు కూడా కొత్త కోచ్‌లను ఎంపిక చేశారు. కర్ణాటక మాజీ ఆటగాడు యెరె గౌడ్ బ్యాటింగ్ కోచ్‌గా, రాజస్థాన్ రాయల్స్ మాజీ సభ్యుడు దిశాంత్ యాగ్నిక్ ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. వీరితో పాటు జమ్మూ కాశ్మీర్ రంజీ కోచ్ పి.కృష్ణకుమార్, భారత మహిళా జట్టు మాజీ క్రీడాకారిణి సునేత్రా పరంజపే కూడా ఈ పది మంది కోచ్‌ల బృందంలో ఉండనున్నారు. వీరంతా బెంగళూరు వేదికగా భారత భవిష్యత్తు క్రికెటర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 170 శుక్రవారం 15- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## 17న ఏపిడబ్ల్యూజేఎఫ్-ఏపీబీజేఏ ఎన్టీఆర్ జిల్లా మహాసభ.!

**జర్నలిస్టులు భారీగా హాజరై విజయవంతం చేయాలి -ఎం. రాఘవులు**





**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,మే 14(క్రైం కౌంటర్ డెస్క్):** ఏపీడబ్ల్యూజే ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మహాసభ ఈ నెల 17వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం. రాఘవులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నాడు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏపిడబ్ల్యూజేఎఫ్ , ఏపీబీజేఏ జిల్లా మరియు మైలవరం నియోజకవర్గ నాయకులు వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రభుత్వ అధికారులను కలిసి మహాసభకు ఆహ్వానించారు.

మహాసభను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాఘవులు కోరారు. ఆహ్వాన పత్రిక అందచేసే కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ మైలవరం నియోజకవర్గం అధ్యక్షుడు షేక్.సల్మాన్, ఫెడరేషన్ సభ్యులు అవుటి బాబు,వేముల నాగరాజు, పల్లె.నరేష్, ఎం. రమేష్, ఏపీబీజేఏ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 14:** రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, దీనికి ఈ నెల 16నే తుది గడువుగా నిర్ణయించామని, తర్వాత ఎక్కడా బ్యాక్‌లాగ్స్ ఉండటానికి వీల్లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తెనాలిలోని తన కార్యాలయం నుంచి మంత్రి బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల పౌర సరఫరాల శాఖాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కొంతమంది గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అందుతున్నాయని, వీటిపై ఆయా జిల్లా అధికారులు దృష్టిపెట్టాలని సూచించారు. అలాంటివారి అనుమతులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాకు సంబంధించి బ్యాక్‌లాగ్స్ కనిపిస్తున్నాయని, ఇకపై గ్యాస్ బుక్ చేసిన తర్వాత 4నుంచి 5రోజుల లోపు డెలివరీ జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సరఫరా సమస్యలు రెట్టింపవుతున్నాయని, అటువంటి వాటిని ఉపేక్షించేది లేదన్నారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, గుంటూరుతో పాటు మరికొన్ని జిల్లాల్లో గ్యాస్ బ్యాక్‌లాగ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించామని, కొందరు డిస్ట్రిబ్యూటర్ల దగ్గర5 వేలకు పైబడి బ్యాక్‌లాగ్స్ పెండింగ్‌లో ఉండిపోయాయని తెలిపారు. పీడీఎస్ రైస్ అక్రమ తరలింపును అడ్డుకునే విషయంలో టాస్క్‌ఫోర్స్ బృందాల తీరు సంతృప్తికరంగా లేదన్నారు. కొందరు రేషన్ డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిల నుంచే బియ్యం పక్కదారి పడుతోందనే పక్కా సమాచారం ఉందని, వీటిపై టాస్క్‌ఫోర్స్ బృందాలు దాడులు జరపాల్సిన అవసరం ఉందని తెలిపారు. అక్రమార్కులపై 6ఏ కేసులే కాకుండా పీడీ యాక్టులు నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. అధికారుల పని తీరును పర్యవేక్షించేలా రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి ప్రత్యేక మానిటరింగ్ సెల్ నిఘా ఏర్పాటు చేసినట్లు హెచ్చరించారు. కొన్ని డిపోల్లో నాణ్యత లేని సరుకుల పంపిణీ జరుగుతోందనే సమాచారం వస్తోందని, ఏ ఒక్క లబ్ధిదారు నుంచైనా ఫిర్యాదు అందితే బాధ్యులైన ప్రతి అధికారిపై చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి హెచ్చరించారు.




## ఆభరణాలకే రుణాలు.. బిస్కెట్లకు నో

**క్రైం కౌంటర్ న్యూస్ మే 14:** మన వద్ద బంగారం ఉందని సులువుగా లోన్ తెచ్చుకుని అవసరాలు తీర్చుకుందామంటే ఇకపై కుదరదు. ఎందుకంటే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజాగా విధించిన ఆంక్షలు అంత కఠినంగా ఉన్నాయి. విజయవాడ రీజియన్ పరిధిలో పలు బ్యాంకులు ఆ ఆంక్షలను అమల్లోకి తీసుకు వచ్చాయి. కొత్త నిబంధనలతో బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకోవడం కష్టసా?ధ్యమేనని మధ్య తరగతి వర్గాలు భావిస్తున్నాయి. నిబంధనల మేరకు పట్టణ ప్రాంతాల్లో ఇకపై రూ. 2.50 లక్షల పైన గోల్డ్ లోన్ తీసుకునే ప్రతి ఒక్కరూ ఐటీ రిటర్న్స్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకుంటే రుణం మంజూరు కాదు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, వ్యవసాయానుబంధ పరిశ్రమలు ఉన్నట్టుగా ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తేనే రుణాలు ఇస్తారు. ఈ నిబంధనలు బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే వారికి ఇబ్బందికరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో 'పిన్నకిల్' సాఫ్ట్‌వేర్ ఉపయోగించే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), ఐసీఐసీఐ, డీబీఎస్ వంటి బ్యాంకులు ఆర్బీఐ నిబంధనలను ఇప్పటికే అమలు చేస్తున్నాయి. మిగిలిన బ్యాంకులు సాఫ్ట్‌వేర్‌ను మార్చాల్సి ఉండటంతో కొద్ది రోజుల పాటు మాత్రమే పాత విధానాన్ని అనుసరిస్తున్నాయి. మరో పక్షం రోజుల్లోనే ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులన్నీ ఇదే బాటలో నడవనున్నాయి.వాస్తవ ఆదాయం మేరకే రుణం

బంగారం తనఖా రుణాలకు ఐటీ రిటర్న్సును తప్పనిసరి చేయటంతో పాటు బంగారం విలువలో ఎంత రుణం ఇవ్వాలో కూడా నిర్దేశించారు. రూ. 2.5 లక్షల లోపు రుణం తీసుకోవాలంటే.. బంగారం విలువలో 85 శాతం వరకు ఇస్తారు. రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు అయితే బంగారం విలువలో 80 శాతం ఇస్తారు. రూ. 5 లక్షలపైన రుణాలు అయితే బంగారం విలువలో గరిష్ఠంగా 75 శాతం మాత్రమే రుణం ఇస్తారు. ఇక రూ. 2.50 లక్షల పైబడి రుణం కావాలంటే ఖాతాదారుడి ఆదాయం, అప్పులు అన్నీ బ్యాంకర్లకు తెలపాల్సి ఉంటుంది. ఖాతాదారుడికి ఉన్న ఇతర రుణాలు, ఈఎంఐలు వంటివి కూడా లెక్కించి అతని వాస్తవాదాయాన్ని బేరీజు వేసి ఎంత అయితే రుణం ఇస్తే తిరిగి చెల్లించగలరో అంత మొత్తానికే బంగారం తీసుకుని రుణం మంజూరు చేస్తారు. అంతేకాకుండా ఏ క్వాలిటీ బంగారంపై ఎంత రుణం ఇవ్వాలో కూడా ఆర్బీఐ నిర్దేశించింది. 18 నుంచి 22 క్యారెట్ల హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాలు, నాణేలపై మాత్రమే రుణాలు ఇస్తారు. బిస్కెట్లు, ముడి బంగారం వంటి ప్రైమరీ గోల్డ్‌పై రుణాలు ఇవ్వవు. బంగారం విలువను లెక్కించేటపుడు 22 క్యారెట్ల ధరనే ప్రామాణికంగా తీసుకుని కచ్చితమైన విలువను నిర్ణయిస్తారు. బంగారాన్ని తనఖా పెట్టి తీసుకునే డబ్బుతో తిరిగి బంగారు ఆభరణాలు, నాణేలు కొనడానికి లేదు.

మధ్య తరగతి వర్గాలపై ప్రభావం


తాజా ఆంక్షలు, నిబంధనల కారణంగా మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడే అవశాశం ఉంది. భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో ఉంచుకుని చాలా మంది బంగారాన్ని కొంటారు. పిల్లల ఉన్నత చదువులు, పెళ్లిళ్లు, ఫంక్షన్లు ఇతర భవిష్య అవసరాల కోసం బంగారాన్ని తనఖా పెట్టి రుణం తీసుకోవాలంటే.. ఇకపై మధ్యతరగతి ప్రజలకు అంత సులువుకాదు. సామాన్య, మధ్య తరగతి వర్గాలు ఐటీ రిటర్న్స్ వేసే పరిస్థితి ఉండదు. ఐటీ రిటర్న్స్ లేకపోతే బ్యాంకులు రూ. 2.5 లక్షలు దాటి రుణం ఇచ్చే పరిస్థితీ లేదు. పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలన్నా, వ్యా పార అవసరం, ఇంటి నిర్మాణం తదితర అవసరాలకు ఎక్కువ మంది బంగారం రుణాలపై ఆధారపడుతున్నారు. ఆర్బీఐ కొత్త నిబంధనలు సామాన్యులను తీవ్రంగాఇబ్బంది పెట్టనున్నాయి.



ప్రైవేట్ సంస్థలను కట్టడి చేయగలరా?

ఆర్బీఐ నిబంధనలు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకూ వర్తిస్తాయి. బ్యాంకులు, గోల్డ్ లోన్ కంపెనీల మధ్య వ్యత్యాసం లేకుండా నిబంధనలు పాటించాలని ఆర్‌బీఐ నిర్దేశించింది. కానీ, బ్యాం కులను పర్యవేక్షించినట్టుగా ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలను పర్యవేక్షించే పరిస్థితి ఎంత వరకు ఉంటుందనేది ప్రశ్నార్థకమే. తమ వ్యాపారాలను పెంచుకోవటానికి ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు షార్ట్‌కట్ విధానాలను అవలంభిస్తే.. ప్రజలు వాటి చుట్టూ తిరిగే అవకాశం ఉంటుంది. ఈ అవకాశాన్ని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ కచ్చితంగా ఉపయోగించుకుంటాయి. ఒక రకంగా ఆర్బీఐ ఆంక్షలు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల మేలు చేస్తాయన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. బ్యాంకింగ్ వర్గాల వాదన మాత్రం మరోలా ఉం ది. గత ఐదారేళ్లుగా బంగారం మీద రుణాలు విపరీతంగా పెరిగిపోయాయని, రుణాల లక్ష్యాన్ని కూడా దాటిపోతున్నాయని చెబుతున్నారు. డెత్ క్లోజర్స్ కారణంగా ఇలాంటి నిబంధనలు విధించి ఉండొచ్చంటున్నారు. బంగారం ధరలూ ఇటీవల విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఆకస్మాత్తుగా ధరలు పడిపోతే బ్యాంకులు దివాళా తీసే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇవన్నీ ముందస్తు జాగ్రత్త చర్యలు అని చెబుతున్నారు.

## అనధికార కరెంటు కోతలతో కష్టాలు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 14:** మండు వేసవిలో వినియోగదారులకు విద్యుత్తు శాఖ చుక్కలు చూపిస్తోంది. లైన్ మెయింటెనెన్స్.. ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్.. పేరు ఏదైనా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో అనధికార కోతలు అమలవుతున్నాయి. వాస్తవానికి గత రెండు నెలలతో పోల్చుకుంటే ఈ నెల ప్రారంభం నుంచి విద్యుత్తు వినియోగం గణనీయంగా తగ్గింది. అయినా అనధికార కోతలు తప్పడం లేదు. మార్చి, ఏప్రిల్ నెలల్లో సగటు వినియోగం రోజుకు 260 మిలియన్ యూనిట్లుగా ఉంది. మే నెలలో ఇప్పటి వరకు సగటు వినియోగం 250 మిలియన్ యూనిట్లుగానే ఉంటోంది. ఈ ఏడాది మార్చి 7న 274.6 మిలియన్ యూనిట్ల గరిష్ఠ వినియోగం నమోదు కాగా, ఏప్రిల్ 24న 278.44 మిలియన్ యూనిట్ల గరిష్ఠ వినియోగం నమోదైంది. ప్రస్తుతం గత రెండు రోజులుగా 250-260 మిలియన్ యూనిట్ల వినియోగం జరుగుతోంది.రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా అధికారిక కోతలు లేవు. కానీ మరమ్మతులు, సాంకేతిక సమస్యలు, ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో అనధికార కోతలు వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నాయి. నిర్వహణ పనులను ప్రతి నెలా 2వ శనివారం మాత్రమే చేయాల్సి ఉంది. కానీ చాలా చోట్ల ఎప్పుడంటే అప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నారు. ఓవర్ లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. వాటి మరమ్మతులకు గంటల తరబడి సమయం తీసుకుంటున్నారు. గాలులకు ఫీడర్లు ట్రిప్ అవుతున్నాయి. వీటిని గాడిలో పెట్టేందుకు 12 నుంచి 24 గంటల సమయం పడుతోంది. ఇదంతా ఒక ఎత్తు అయితే క్షేత్రస్థాయిలో ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్(ఓఅండ్ఎం) విభాగంలో పనిచేయాల్సిన సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. దీంతో విద్యుత్తు అంతరాయాలు ఏర్పడిన సమయంలో తక్షణ స్పందన ఉండటం లేదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మంది క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాల్సి ఉంది. వీరిలో సగానికిపైగా ఓఅండ్ఎం విభాగంలోనే పనిచేయాల్సి ఉంది. కానీ ఓఅండ్ఎం విభాగంలో సుమారు 2 వేల మంది సిబ్బంది కొరత ఉంది. ఏఈ స్థాయి అధికారులు సుమారు 1500 మంది వరకు ఉండాల్సి ఉండగా కేవలం 800 మందితో నెట్టుకొస్తున్నారు. ఇవన్నీ విద్యుత్తు అంతరాయాల సమయంలో సరఫరా పునరుద్ధరణపై ప్రభావం చూపిస్తున్నాయి.

జిల్లాలలో కోతలు

విశాఖపట్నం జిల్లాలో మరమ్మతుల పేరిట గంట నుంచి రెండు గంటలు అనధికార విద్యుత్తు కోతలు విధిస్తున్నారు. రెండో శనివారంతోపాటు మిగిలిన రోజుల్లో కూడా మరమ్మతులు, నిర్వహణ పేరుతో కోతలు విధిస్తున్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో అనధికార విద్యుత్తు కోతలు ఎక్కువగా ఉన్నాయి. చిన్నపాటి గాలి వీచినా దానిని సాకుగా చూపి కోతలు విధిస్తున్నారు. లైన్ మెయింటెనెన్స్, ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో కోతలు అమలు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో కోతలు విధిస్తుండటంతో వేసవి ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.తూర్పుగోదావరి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్తు కోతలు ఎక్కువగా ఉన్నాయి.

అనంతపురం జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఓవర్‌లోడ్, మరమ్మతుల పేరుతో అనధికారికంగా గంటల తరబడి విద్యుత్తు కోతలు విధిస్తున్నారు.

గుంటూరు జిల్లాలో విద్యుత్తు అంతరాయాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. అర్ధరాత్రి సమయంలో విద్యుత్తు అంతరాయం ఏర్పడితే వాటిని సరిచేసే పరిస్థితి లేకుండాపోయింది. చిన్నపాటి గాలులు వీచినా విద్యుత్తు అంతరాయం ఏర్పడుతోంది. దాన్ని పునరుద్ధరించడంలో విద్యుత్తు శాఖ అధికారులు విఫలమవుతున్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో ఓవర్ లోడ్ కారణంగా తరచూ విద్యుత్తు అంతరాయం ఏర్పడుతోంది. ప్రతిరోజూ విద్యుత్తు సరఫరాలో 15 నిమిషాల నుంచి గంట వరకు కోతలు పెడుతున్నారు.

చిత్తూరు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో అనధికార కోతలు అమలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో ఆదివారం రాత్రి ఈదురుగాలుల కారణంగా జంగారెడ్డిగూడెంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయాలు ఏర్పడ్డాయి. 24 గంటలు గడుస్తున్నా ఇంకా పలు ప్రాంతాల్లో పునరుద్ధరణ జరగలేదు.

# స్కూల్ ప్రిన్సిపాల్‌పై కేసు.. బెయిల్ రద్దు చేసిన హైకోర్టు



క్రైం కౌంటర్ న్యూస్,మే 14:ఆటిజంతో బాధపడుతున్న 16 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడైన స్కూల్ ప్రిన్సిపాల్ సాంబశివరావుకు హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ విజయవాడ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మొదటి బెయిల్ పిటిషన్, రెండవ పిటిషన్ మధ్య పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు లేనప్పటికీ పోక్సో ప్రత్యేక కోర్టు బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టింది. తీర్పు ప్రతి అందిన 3 రోజుల్లో సంబంధిత కోర్టు ముందు లొంగిపోవాలని నిందితుడికి స్పష్టం చేసింది. లొంగిపోని పక్షంలో నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపించాలని పోలీసులకు ఆదేశించింది. మరోవైపు ఈ వ్యవహారాన్ని హైకోర్టు సీజే ముందు ఉంచాలని రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఇటీవల తీర్పు ఇచ్చారు. ఆటిజంతో బాధపడుతున్న తన మనవరాలు, మైనర్ బాలికను విజయవాడలోని ఓ ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ సాంబశివరావు లైంగికంగా వేధించారని బాధితురాలి అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నిందితుడిపై పోక్సో, బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు మార్చి 12న అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. బెయిల్ కోసం నిందితుడు దరఖాస్తు చేసుకోగా మార్చి 18న ట్రయల్ కోర్టు దానిని తిరస్కరించింది. వారం రోజుల్లో మార్చి 26న నిందితుడు రెండో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఏప్రిల్ 8న బెయిల్ మంజూరు చేస్తూ విజయవాడ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో నిందితుడి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ బాధితురాలి అమ్మమ్మ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున న్యాయవాదులు వీవీ సతీష్, కె.ఐశ్వర్య చౌదరి వాదనలు వినిపించారు. మొదటి బెయిల్ పిటిషన్ను రద్దు చేసిన తరువాత పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకున్నా ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. మహిళా ఇన్‌స్పెక్టర్‌కు బాధితురా లు ఇచ్చిన వాంగ్మూలాన్ని ప్రత్యేక కోర్టు విస్మరించిందని తెలిపారు. కోర్టులో ఉన్న బాధితురాలు తనపై నిందితుడు పాల్పడిన లైంగిక వేధింపులను నేరుగా వివరించినప్పటికీ పరిగణలోకి తీసుకోలేదన్నారు. నిందితుడి బంధువులు బాధితురాలి ఇంటికి వచ్చి కేసు వెనక్కి తీసుకోవాలని కుటుంబ సభ్యులను బెదిరించారన్నారు. ఈ విషయంలో కేసు కూడా నమోదైందని కోర్టుకు నివేదించారు. ఈ వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు. పిటిషనర్ పై ఆరోపణల తీవ్రత, బాధితురాలి మానసికస్థితి, మొదటి బెయిల్ పిటిషన్ రద్దు తరువాత పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకున్నా రెండో పిటిషన్‌ను అనుమతించడం, బాధితురాలి కుటుంబాన్ని బెదిరించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని బెయిల్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# వైసీపీ ఎమ్మెల్సీ బెయిల్ రద్దు చేసిన కోర్టు



క్రైం కౌంటర్ న్యూస్,మే 14: దళితుడైన తన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు కోర్టు షాకిచ్చింది. గతంలో ఆయనకు ఇచ్చిన బెయిల్‌ను రద్దుచేసిం ది. హత్య కేసులోని సాక్షులకు బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడినట్లు తేలడంతో రాజమహేంద్రవరంలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. డ్రైవర్ హత్య కేసులో సాక్షులను అనంతబాబు, ఆయన అనుచరులు భయభ్రాంతులకు గురిచేశారని ఇటీవల కాకినాడ రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం.. కొన్ని రోజుల కిందట ఆయన్ను పోలీసులు అరెస్టుచేయడం.. కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్నారు. అనంతబాబు సాక్షులను భయపెడుతున్నారని.. ఆయన బెయిల్‌ను తక్షణమే రద్దుచేయాలని ప్రముఖ న్యాయవాది, ఈ హత్య కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు జిల్లా కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి సంబంధించి బుధవారం ఇరుపక్షాల వాదనలు ఆలకించిన కోర్టు.. అనంతబాబుకు గతంలో మంజూరుచేసిన బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

# హైబ్రిడ్ విధానమూ పరిశీలన.. టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌లకు ప్రాధాన్యం

క్రైం కౌంటర్ న్యూస్,మే 14:వర్క్ ఫ్రమ్ హోం'.. కరోనా మహమ్మారి నివారణ చర్యల్లో భాగంగా తొలిసారి తెరపైకి వచ్చింది! ఉద్యోగులు ఆఫీసుకు వెళ్లకుండా ఇంటి నుంచే పనిచేసే విధానమిది! ఆ మాట ఇప్పుడు మరోసారి వినిపిస్తోంది. నాడు కరోనా నివారణకు ఐటీ, ప్రైవేటు కంపెనీలు అమలు చేయగా... ఇప్పుడు పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన సంక్షోభం నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. డీజిల్, పెట్రోల్ వినియోగం తగ్గించేందుకు వర్క్ ఫ్రమ్ హోంతో పాటు హైబ్రిడ్ విధానం అమలు దిశగా అడుగులు వేస్తోంది. టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌లకూ ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తోంది. డీజిల్, పెట్రోల్ వినియోగం తగ్గిద్దామని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునివ్వడంతో పాటు స్వయంగా ఆచరణాత్మక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ తన కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించగా.. సీఎం చంద్రబాబు సైతం తన కాన్వాయ్‌ను సగానికి కుదిస్తున్నట్టు ప్రకటించారు. అంతేగాక మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు వాహనాలను సగానికి తగ్గించాలని ఆదేశించారు.

ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్క్ ఫ్రమ్ హోంను ప్రోత్సహించాలని, ప్రభుత్వ ఉద్యోగులకూ వర్తించే పరిస్థితులు వస్తాయని సీఎం అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు అధికారవర్గాలు తెలిపాయి. దీనిపై మార్గదర్శకాలను రూపొందించాల్సి ఉందని చెబుతున్నారు. తప్పనిసరిగా భౌతికంగా కార్యాలయాలకు రావాల్సిన ఉద్యోగులు.. ఇంటి నుంచి కూడా పనిచేసేందుకు వీలున్న ఉద్యోగులు ఎవరెవరన్నది విభజించాల్సి ఉందని అంటున్నారు. వీలున్న వారికి వర్క్ ఫ్రమ్ హోం అమలు చేయడంతో పాటు ఒకరోజు ఇంటి నుంచి, మరో రోజు ఆఫీసుకు వచ్చి పని చేసేలా హైబ్రిడ్ విధానాన్నీ ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌లకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అధికారులు కార్యాలయాలకు రావాల్సిన అవసరం ఉండదని, దీంతో ఇంధన వినియోగం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. గురువారం జరిగే క్యాబినెట్ భేటీలో పొదుపు అంశాలు, వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించిన తర్వాత ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం ప్రకటించే అవకాశముందని అధికారులు తెలిపారు.

నేడు క్యాబినెట్ సమావేశం

రాష్ట్ర మంత్రిమండలి సమావేశం గురువారం ఉదయం సచివాలయంలో జరగనుంది. ఇంధన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలతో పాటు మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించిన రూ. 2లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపనున్నారు.

ఇక సీఎం కాన్వాయ్ సగమే

పెట్రోల్, డీజిల్ ఉత్పత్తుల వాడకం తగ్గించాలన్న ప్రధాని మోదీ సూచన మేరకు సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కాన్వాయ్‌లోని వాహనాలను కుదించాలని ఆదేశించారు. జిల్లా పర్యటనల్లో కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని సూచించారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో జరిగిన భేటీలో ఈ విషయం స్పష్టం చేశారు. మంత్రులు, ఇతర వీఐపీలు సైతం సాధ్యమైనంత తక్కువ వాహనాలు వినియోగించేలా చూడాలని ఆదేశించారు. 50 శాతం వాహనాల తగ్గింపును అన్ని స్థాయిల్లోనూ అమలయ్యేలా చూడాలన్నారు. దేశ ప్రయోజనాల విషయంలో ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సీఎం కోరారు. మరిన్ని కీలక విధాన నిర్ణయాలు గురువారం క్యాబినెట్‌లో



చర్చించి ప్రకటించనున్నట్లు తెలిపారు.

పవన్ కాన్వాయ్‌లోనూ కుదింపుప్రధాని మోదీ పిలుపునకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ఆదేశాలిచ్చారు. జిల్లా పర్యటనల్లోనూ కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను సగానికి కుదించాలని నిర్ణయించారు.

పొదుపుతోనే ఆర్థిక స్థిరత్వం: సీఎం

పొదుపు మంత్రంతోనే ఆర్థిక స్థిరత్వం సాధించగలమని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని పిలుపునిచ్చారు. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందన్నారు. గుంటూరు జిల్లా నిడమర్రులో బుధవారం జరిగిన బొల్లినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(బైసర్) శంకుస్థాపన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రధాని ప్రకటించిన 8 పొదుపు అంశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. 'వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది రియాలిటీ. ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తుంది. దీనిని ప్రోత్సహించాలి. ప్రభుత్వంలో ఈ విధానాన్ని అమలు చేసే పరిస్థితులు వస్తాయి' అన్నారు. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలన్న ప్రధాని సూచనపై ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ప్రజలు స్వదేశంలో పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందన్నారు. 'నా దేశం నా బాధ్యత' అనే ఆలోచన ప్రజలంతా చేయాలని సీఎం సూచించారు. బంగారం కొనడాన్ని కూడా తగ్గించాలని ప్రధాని సూచించారని, దాన్ని కూడా ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.


# ఏఎంసీఏ ఉత్పత్తి కేంద్రానికి రేపు పుట్టపర్తిలో శంకుస్థాపన



క్రైం కౌంటర్ న్యూస్,మే 14:భవిష్యత్తులో భారత వైమానిక పోరాటానికి వెన్నెముకగా నిలిచే అధునాతన యుద్ధ విమానాల ఉత్పత్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఖ్యాతి గడించనుంది. తొలిదశలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడితో పుట్టపర్తిలో అత్యాధునిక ఐదో తరం అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) తయారీ కేంద్రం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. డీఆర్‌డీవో ఆధ్వర్యంలో ఏరోనాటికల్ డెవల్‌పమెంట్ ఏజెన్సీ (ఏడీఏ) చేపడుతున్న ఈ భారీ ప్రాజెక్టుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. పుట్టపర్తిలోని సత్యసాయి విమానాశ్రయం రన్ వేకి అనుసం?ధానంగా బ్రహ్మణపల్లికి వెళ్లే రహదారి నుంచి పుట్టపర్తి–కోడూరు జాతీయ రహదారి మీదుగా బీడుపలి వరకూ ఈ పరిశ్రమ కోసం భూములు కేటాయించారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలైన ఏరోనాటికల్ డెవల్‌పమెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీవో ఈ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నాయి. ఇక్కడ స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఐదోతరం అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ కంబాట్ ఎయిర్‌క్ష?ఫ్టులను ఉత్పత్తి చేస్తారు. భారత వైమానిక, నౌకాదళాం కోసం వీటిని తయారు చేస్తున్నారు. యుద్ధ విమానాల అసెంబ్లింగ్, ఆన్‌గ్రౌండ్ టెస్టింట్‌ను ఇక్కడే నిర్వహిస్తారు. 2029 నాటికి ప్రయోగ నమూనాలను అందుబాటులోకి తీసుకురావాలని రక్షణ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

# భాగస్వామ్య పక్షాలతో మంత్రి అచ్చెన్న చర్చలు

క్రైం కౌంటర్ న్యూస్,మే 14: రొయ్యల దాణా ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. ఈమేరకు మంత్రి అచ్చెన్నాయుడు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. దాణా ధరలను అమాంతం పెంచుతూ కంపెనీలు నిర్ణయించడంతో రైతులు గగ్గోలు పెట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దాణా తయారీ సంస్థలు, రైతు ప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు. అనంతరం స్పందించిన రొయ్యల దాణా తయారీ కంపెనీల ప్రతినిధులు... పెంచిన దాణా ధరలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేశారు. రైతులు, దాణా తయారీ కంపెనీలు, అధికారులతో 15న ఉమ్మడి సమావేశం నిర్వహించనున్నట్లు అచ్చెన్న తెలిపారు. మరోవైపు సీఎం చంద్రబాబు ఇదే విషయంపై కేంద్రం జోక్యాన్ని కోరుతూ బుధవారం మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. 'ఆక్వా రైతులపై రొయ్యల దాణా ధరల భారాన్ని తగ్గించాలి. దాణా తయారీకి వినియోగించే ముడి పదార్థాల ధరల నియంత్రణకు చొరవ తీసుకోవాలి. ధరల పర్యవేక్షణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి' అని చంద్రబాబు తన లేఖలో కోరారు.



# వైసీపీ విద్వేష రాజకీయాలకు కాలం చెల్లింది: ఎంఏ షరీఫ్



క్రైం కౌంటర్ న్యూస్,మే 14: : అధికారం కోల్పోయిన కక్షతో వైసీపీ నేతలు ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ఆరోపించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కడప ఆల్మాస్ సెంటర్ వివాదం వెనుక వైసీపీ కుట్రలు ఉన్నాయి. రాజకీయ లబ్ధి కోసమే మత విద్వేషాలు సృష్టించేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారు. ఇలాంటి విద్వేష రాజకీయాలకు కాలం చెల్లింది. వైసీపీ నాయకుల మాటలు నమ్మి అతి ఉత్సాహం ప్రదర్శించిన అమాయకులు ఇప్పుడు కేసుల్లో ఇరుక్కుపోయారు' అని తెలిపారు.



# టీడీపీ శ్రేణులు, అభిమానులకు రాష్ట్ర పార్టీ ఆహ్వానం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 13:** తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ప్రతి సంవత్సరం మహానాడు జరుగుతూనే ఉంది. అయితే వాటికి ఈ నెల 27 నుంచి 29 వరకు నెల్లూరులో జరగబోయే మహానాడుకూ తేడా ఉంది. ఇది యువ నాయకుడు లోకేశ్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరుగుతున్న తొలి మహానాడు. చరిత్రలో ఇది నిలిచిపోయేలా నిర్వహిస్తాం. ఈ మూడు రోజుల తెలుగు పండుగకు లక్షలాదిగా తరలిరండి' అని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, పొంగూరు నారాయణ తదితరులు పిలుపునిచ్చారు. సభల నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం మహానాడు ప్రాంగణం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర అధ్యక్షతన మహానాడు నిర్వహణ కమిటీల కన్వీనర్లు, కో-కన్వీనర్లతో రాష్ట్ర నాయకులు సమీక్ష నిర్వహించారు. 19 నిర్వహణ కమిటీలకు చెందిన ముఖ్యులతోపాటు పలువురు మంత్రులు, జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. నెల్లూరు మహానాడు చరిత్రలో నిలిచిపోయేంత ఘనంగా నిర్వహించాలన్నారు. మహానాడు ఏర్పాట్లపై రాష్ట్ర పార్టీ నాయకులు... మంత్రులు నారాయణ, ఆనం, రాంప్రసాద్‌రెడ్డి, అనగాని, అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లతో విడిగా సమావేశమై చర్చించారు.

# ఎంపిక కోసం నలుగురితో కమిటీ..



**క్రైం కౌంటర్ న్యూస్ మే 14:** జర్నలిస్టుల ప్రతిభను గుర్తిస్తూ 2025-26 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డులను ప్రకటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందని సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. విజయవాడలోని అకాడమీ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మొత్తం 12 కేటగిరీల్లో జర్నలిస్టులకు అవార్డులను ప్రకటిస్తాం. అవార్డుల ఎంపిక కోసం... ఇండియా టుడే మాజీ ఎడిటర్ ఏఏవీ ప్రసాద్, ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ డీవీఆర్ మూర్తి, విశ్రాంత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సత్యన్నారాయణ మూర్తి సభ్యులుగా, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎ?స.విశ్వనాథన్ మెంబర్‌గా కమిటీని ఏర్పాటు చేశాం. లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ అవార్డు, ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు కమిటీ పరిశీలించి డైరెక్ట్‌గా నామినేట్ చేస్తుంది. మిగిలిన అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు గ్రహీతకు రూ.3 లక్షలు, ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు రూ.2 లక్షలు నగదు బహుమతి ఇవ్వనున్నాం. మిగతా విభాగాల్లో ఎంపికయ్యే వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున నగదు పురస్కారం అందజేస్తాం. అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా అనుభవం ఉన్న జర్నలిస్టులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు' అని సురేశ్ కుమార్ తెలిపారు. ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ కె.ఎ?స.విశ్వనాథన్ మాట్లాడుతూ... 2012లో ఈ అవార్డుల విధానం ఖరారయిందని, చివరిసారిగా 2017లో అవార్డులు ప్రదానం చేశారని తెలిపారు.

# 16న అండమాన్‌కు 'నైరుతి'

**క్రైం కౌంటర్ న్యూస్,మే 14:** నైరుతి బంగాళాఖాతంలో రెండు రోజుల క్రితం ఏర్పడిన అల్పపీడనం బుధవారం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతోంది. దీనికి తోడు హిందూ మహాసముద్రంలో గాలులు బలంగా వీస్తుండడంతో 16న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. కాగా, రాష్ట్రంలో విభిన్న వాతావరణం నెలకున్న నేపథ్యంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 43-44 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. గురువారం అల్లూరి, పోలవరం జిల్లాల్లోని పలు మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో రాయలసీమలో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల పరిధిలోని 143 మండలాల్లో 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా చిత్తూరు జిల్లా రాయలపూటలో 43.7 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డైంది. అక్కడక్కడా వర్షాలు పడగా, ఎక్కువచోట్ల ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. ఈ ఉష్ణోగ్రతలు రానున్న రెండు రోజుల్లో మరింత పెరుగుతాయి.

# ఎస్ఎంఈ ఐపీవో అవగాహన సదస్సులో మంత్రి

**క్రైం కౌంటర్ న్యూస్,మే 14:** ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని మంత్రి లోకేశ్ తెలిపారు. గడచిన 23 నెలల్లో 800 కీలక ప్రాజెక్టులకు సంబంధించి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ఇవి సాకారమైతే యువతకు 24 లక్ష ల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పనలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) పాత్ర అత్యంత కీలకమన్నారు. ఎంఎస్ఎంఈలకు మూలధన మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ), ఏపీ ఎంఎ?సఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీఐఐ సంయుక్తంగా బుధవారం విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ ఐపీవో అవగాహన సదస్సులో లోకేశ్ ప్రసంగించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలనే ఏకైక ఎజెండాతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ, ఫార్మా రంగాలను ఏవిధంగా అభివృద్ధి చేశారో.. అదే తరహాలో ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు టీమ్‌వర్క్‌తో పని చేస్తున్నామని చెప్పారు. లోకేశ్ ఏం చెప్పారంటే..



గూగుల్ సెంటర్లు.. ఎకోసిస్టమ్: చంద్రబాబు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్‌లాగా ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. గూగుల్ రూ.1.35 లక్షల కోట్లు, ఆర్సెలార్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాయి. రాయల్ ఎన్‌ఫీల్డ్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలూ వస్తున్నాయి. పుట్టపర్తిలో ప్రపంచ శ్రేణి ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్-ఫ్లయిట్ టెస్టింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు కానుంది. విశాఖ నగరానికి అనేక కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పటికే గూగుల్ రాగా.. త్వరలో ఇంకో సంస్థ భారీ పెట్టుబడులతో వస్తోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కావడంతోనే సీమకు క్యారియర్ కంపెనీ వచ్చింది. గూగుల్ డేటా సెంటర్ నిర్వహణకు భారీస్థాయిలో కూలింగ్ సిస్టమ్స్ అవసరం. ఆ అవసరాన్ని తీర్చేందుకు క్యారియర్ శ్రీసిటీలో పెట్టుబడులు పెడుతోంది. దీనినే మల్టీప్లయర్ ఎఫెక్ట్ అంటారు. పారిశ్రామికవేత్తలకు ఏ కష్టం వచ్చినా నేను మెసేజ్ దూరంలోనే ఉంటా.

క్లస్టర్ల ఏర్పాటుతో అభివృద్ధి వికేంద్రీకరణ

'ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ' మా ప్రభుత్వ విధానం. 2047 నాటికి ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనేది లక్ష్యం. దానికోసం రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చే శాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్నాం. మాకు గూగుల్ ఎంత ముఖ్యమో.. రూ.50 లక్షల టర్నోవర్ కలిగిన ఎంఎస్ఎంఈ యూనిట్ అంతే ముఖ్యం. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. అవి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు కావాలి. అందుకే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూ యింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తూ.. ప్రతి ఎంఎస్ఎంఈకి అనుమతులు, రాయితీలను సరళీకృతం చేస్తున్నాం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్ఎస్ఈ) ద్వారా చిన్న కంపెనీలు పెద్ద సంస్థలుగా ఎదిగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఎన్ఎస్ఈలో 723 కంపెనీలు లిస్టయి.. రూ.22,415 కోట్ల నిధులు సమీకరించాయి. అందులో 158 సంస్థలు మెయిన్ బోర్డు కు చేరాయి. ఏపీ నుంచి ఇప్పటి వరకు 3 సంస్థలు ఎన్ఎ?సఈలో లిస్టయి.. రూ.100 కోట్లు సమీకరించాయి. వచ్చే మూడు నెలల్లో కనీసం 100 కంపెనీలు లిస్ట్ కావాలి.


యువగళం ప్రేరణ..

రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యానికి నా 'యువగళం' పాదయాత్రే ప్రేరణ. ఒక రోజు పెనుగొండలో కియా మోటార్స్ వద్ద సెల్ఫీ దిగేందుకు దారుణమైన ఎండలో 23 కిలోమీటర్ల దూరం నన్ను జాతీయ రహదారిపై నడిపించారు. అక్కడే కియా అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న పద్మావతి అనే చెల్లి నాతో కలిసి నడిచింది. కియా, అనుబంధ పరిశ్రమలు రాకముందు ఆమె గృహిణి. ఆయా సంస్థలు వచ్చిన తర్వాత కుటుంబ సభ్యులను ఒప్పించి ఉద్యోగంలో చేరింది. నెలకు రూ.30 వేలు సంపాదిస్తోంది. ఆమె కథ విన్న తర్వాత నాకు ఉద్యోగాల కల్పన ఎంత ముఖ్యమో అర్థమైంది. అప్పుడే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం పుట్టింది. కూటమి మ్యానిఫెస్టోలో ఇచ్చిన 'సూపర్ 6' హామీల్లో ఇదే మొదటిది.

లిస్టయితే అపార అవకాశాలు: ఎన్ఎస్ఈ సీఈవో

ఎంఎ?సఎంఈలు స్టాక్ మార్కెట్‌లో లిస్టయితే నిధుల సమీకరణ మాత్రమే కాకుండా ఆ కంపెనీల విలువ పెరుగుతుందని ఎన్ఎస్ ఈ ఎండీ, సీఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ అన్నారు. లిస్టింగ్ కంపెనీలకు ఉచిత ప్రచారం లభించడంతోపాటు వ్యాపార విస్తరణ, వారసత్వ ప్రణాళికలకు మార్గం సుగమం అవుతుందని చెప్పారు. విజయవాడలో ఉన్న ఎన్ఎ?సఈ ఇన్వెస్టర్ సర్వీస్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు రాష్ట్రంలో కొత్త కార్యాలయాలను ఏర్పా టు చేస్తామని తెలిపారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం వినూత్నమైన చర్యలు చేపడుతోందని చెప్పారు.

# గీతం యూనివర్సిటీ విద్యార్థి మానస్ మళ్లాకు దక్కిన చాన్స్



**క్రైం కౌంటర్ న్యూస్,మే 14:** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు యాపిల్ సంస్థ ఏటా నిర్వహించే 'స్విఫ్ట్ స్టూడెంట్ చాలెంజ్-2026'లో నగరానికి చెందిన యువకుడు సత్తాచాటాడు. గీతం యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న మానస్ మళ్లా... విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు 'స్టెమ్ క్వెస్ట్' అనే వినూత్న యాప్‌ను డిజైన్ చేశారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో రూపొందించిన ఈ పర్సనలైజ్డ్ లెర్నింగ్ యాప్.. యాపిల్ దృష్టిని ఆకర్షించింది. ఈ చాలెంజ్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది పాల్గొనగా యాపిల్ ఎంపిక చేసిన టాప్-15 ఉత్తమ ఆవిష్కరణల్లో మానస్ డిజైన్ చేసిన 'స్టెమ్ క్వెస్ట్' యాప్ కూడా చోటు దక్కించుకుంది. అలాగే భారత్ నుంచి ఎంపికైన ఏకైక ఆవిష్కరణ మాన్‌సదే కావడం విశేషం. ఈ మేరకు జూన్ 6 నుంచి 13 వరకు అమెరికాలోని కాలిఫోర్నియాలో నిర్వహించే 'వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్'కు హాజరుకావాలని యాపిల్ సంస్థ నుంచి మాన్‌సకు ఆహ్వానం అందింది. జూన్ 9న ఆ సంస్థ సీఈవో టిమ్ కుక్‌తో భేటీ అయ్యే అవకాశం కల్పించింది. ఈ సమావేశంలో యాప్‌ను మరింతగా అభివృద్ధి చేసి ఎలా ముందుకు తీసుకువెళ్లాలి, విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుంది అనే వివరాలను టిమ్ కుక్‌తో మానస్ పంచుకునే అవకాశం ఉంది. యాప్ పనిచేస్తుందిలా... సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ , మేథమెటిక్స్ (స్టెమ్) సబ్జెక్టులను అర్థమయ్యేలా వినూత్న పద్ధతుల్లో వివరించడమే ఈ స్టెమ్ క్వెస్ట్ యాప్ ప్రధాన ఉద్దేశం. ఈ సబ్జెక్టులు నేర్చుకోవడంలో ఎంతోమంది తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. వారిలో భయాన్ని తగ్గించి, యానిమేటెడ్ క్యారెక్టర్ల సాయంతో సులువుగా నేర్చుకునేలా యాప్‌ను తీర్చిదిద్దారు. యాప్ ఓపెన్ చేయగానే ఈ నాలుగు సబ్జెక్టుల ఆప్షన్స్ కనిపిస్తాయి. వాటిలో ఏదో ఒక దానిని ఎంపిక చేసుకుని వీడియో కాల్ చేయవచ్చు. నచ్చిన భాషలో యానిమేటెడ్ క్యారెక్టర్‌తో ఇంటరాక్ట్ అవుతూ ఆయా సబ్జెక్టులు నేర్చుకోవచ్చు. యానిమేటెడ్ క్యారెక్టర్ చెప్పే అంశాలు విద్యార్థికి అర్థమవుతున్నదీ, లేనిదీ వారి ముఖ కవళికలను బట్టి గుర్తించేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా యాప్‌ను డిజైన్ చేశారు. ఒకవేళ విద్యార్థికి అర్థం కాలేదని భావిస్తే.. స్పష్టత వచ్చేంత వరకూ ఇది నేర్పుతుంది. ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దిన ఈ యాప్ 72 భాషల్లో సేవలందిస్తుంది.

ఒత్తిడిని అధిగమించేందుకు

ఐఐటీకి ప్రిపరేషన్ సమయంలో నా స్నేహితుడు ఆత్మహత్యకు యత్నించాడు. అలాంటివారు దేశవ్యాప్తంగా ఎంతోమంది ఉంటారని అర్థమైంది. దీనికి పరిష్కారం చూపించాలనుకున్నాను. బీటెక్‌లో చేరిన తర్వాత ఈ కాంటెస్ట్ గురించి తెలుసుకుని పూర్తిస్థాయిలో దృష్టిసారించి ఈ యాప్‌ను డిజైన్ చేశాను. 2023లో ఐఐటీ హైదరాబాద్ బిల్డ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ఆవిష్కరణకు రూ.2 లక్షల వరకు సాయం చేసింది. ఇప్పుడు అమెరికా వెళ్లేందుకు గీతం కాలేజీ ఆర్థిక సహకారం అందిస్తోంది. అక్కడ యాపిల్ ఇంజనీర్లతో వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. అనంతరం యాప్‌ను పూర్తిగా అందుబాటులోకి తీసుకొచ్చి మార్కెట్‌లో విడుదల చేస్తాం. ఇంటర్నెట్ కనెక్షన్ లేకున్నా.. ఆఫ్‌లైన్‌లో కూడా దీన్ని వినియోగించవచ్చు. అమ్మ లక్ష్మీ గృహిణి, నాన్న రామారావు గీతం విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్. తల్లిదండ్రులు, ప్రొఫెసర్ల సహకారం మరువలేను.

# కస్టోడియల్ టార్చర్ కేసును వదిలేయలేదు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 14:** రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న నేను రాజ్యాంగానికి అనుగుణంగానే మాట్లాడుతున్నానని రాజకీయంగా మాట్లాడటం లేదని ఏపీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. బుధవారం పశ్చి మ గోదావరి జిల్లా కాళ్ల మండలం పెద అమిరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'మహాసేన రాజేశ్ నాపై పెట్టిన పోస్ట్‌ను చూశా. జగన్మోహన్‌రెడ్డిని ఇప్పటివరకు ఆర్ఆర్ఆర్ ఎందుకు ఒక్క మాట కూడా అనలేదని రాజేశ్ ప్రశ్నించాడు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన చేసిన రుణాలు, దారుణాల కోసం మాట్లాడాను. ఎలక్షన్‌లో జగన్ దారుణంగా ఓడిపోయారు. చంద్రబాబు సీఎం అయ్యారు. ఇంకా నేను జగన్‌పై మాట్లాడటానికి ఏముంటుంది? విజయసాయిరెడ్డి నిమిత్తమాత్రుడు.. ఎవరో మాట్లాడిస్తే మాట్లాడాడు. పవన్ కల్యాణ్, చంద్రబాబులతో నాకున్న బంధాన్ని విడదీయాలని కొందరు చూస్తున్నారు. అది ఎప్పటికీ సాధ్యం కా దు. ఆకివీడు ఘటనలో నావైపు న్యాయం ఉ



ంది కాబట్టి కోర్టు న్యాయం చేసింది' అని తెలిపారు.

# సినిమా



## కమెడియన్ రాజబాబుతో ఇండస్ట్రీకి వచ్చాడు..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎంతోమంది కమెడియన్లు వచ్చారు, వెళ్లారు. కానీ కొందరు మాత్రమే తమ విలక్షణమైన రూపంతో, మేనరిజంతో ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వారిలో చిడతల అప్పారావు ఒకరు. కోల ముఖం, బక్కపల్చటి శరీరం, చూడగానే నవ్వు తెప్పించే ఆకారం ఆయన సొంతం. ఆయన తెరపై కనిపిస్తే చాలు, థియేటర్లలో నవ్వుల పువ్వులు పూయాల్సిందే. రాజమండ్రిలో పుట్టిన అప్పారావు నటనపై మక్కువతో మద్రాసు రైలెక్కినప్పుడు ఆయనతో పాటు రాజబాబు, జయకృష్ణ లాంటివారు కూడా ఉన్నారు. రాజబాబు అతి తక్కువ కాలంలోనే స్టార్ కమెడియన్ అయిపోగా, అప్పారావు మాత్రం చిన్న చిన్న పాత్రలకే పరిమితం కావాల్సి వచ్చింది. అయినప్పటికీ, ఏనాడూ ఆయన తన స్థాయి గురించి బాధపడలేదు.చిడతల అప్పారావు వ్యక్తిత్వం చాలా గొప్పది. ఆయనకు మొహమాటం ఎక్కువ. పారితోషికం విషయంలో ఎప్పుడూ పేచీ పెట్టేవారు కాదు. ఎవరు ఎంత ఇస్తే అంత తీసుకునేవారు. కేవలం నటనపైనే ఆధారపడితే బతకడం కష్టమని భావించి, ఆయన మేకప్ విభాగంలో కూడా పనిచేశారు. ఎంతోమంది నటీనటులకు మేకప్ వేస్తూ, ఖాళీ లేకుండా కష్టపడేవారు. 1951లో 'పెంకి పిల్ల' సినిమాతో మొదలైన ఆయన ప్రస్థానం కొన్ని వందల సినిమాల వరకు సాగింది. రాజేంద్ర ప్రసాద్‌తో ఆయన పండించిన కామెడీని ఎవరూ మర్చిపోలేరు. ముఖ్యంగా ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన దాదాపు అన్ని సినిమాల్లో అప్పారావుకి మంచి పాత్రలు దక్కేవి. ఆయన కేవలం నటుడే కాదు, గొప్ప దానశీలి కూడా. తన దగ్గరకు సాయం కోసం ఎవరు వచ్చినా లేదనకుండా తన వద్ద ఉన్నంతలో ఎంతో కొంత ఇచ్చి పంపేవారు. తోటి కళాకారులు ఇబ్బందుల్లో ఉంటే తన జేబులో నుంచి డబ్బులు తీసి ఇచ్చే మనసు ఆయనది. అభిమానులు ఫోటోల కోసం వస్తే, ఎంత ఒత్తిడిలో ఉన్నా వారితో సరదాగా జోకులు వేస్తూ భోజనం పెట్టి పంపేవారు. అప్పారావుకి రాజబాబు లాగే ఇద్దరు భార్యలు. మొదటి భార్య మరణాంతరం దుర్గని వివాహం చేసుకున్నారు.అయితే, విధి చాలా విచిత్రమైనది. అందరినీ నవ్వించిన ఆ మనిషి చివరి రోజుల్లో క్యాన్సర్ బారిన పడ్డారు. ఆర్థికంగా అంతగా వెనకేసుకోకపోవడంతో ఇండస్ట్రీలోని వారు ఆయనకు అండగా నిలిచారు. చలాకీగా నవ్వుతూ ఉండే మనిషి వ్యాధి వల్ల పూర్తిగా చిక్కిపోవడం చూసి అప్పట్లో అందరూ కన్నీరు పెట్టుకున్నారు. సుమారు 50 ఏళ్ల పాటు చిత్ర పరిశ్రమకు సేవ చేసిన ఆయన, చెప్పుకోదగ్గ ఆస్తులేమీ సంపాదించకపోయినా, పది మంది అభిమానాన్ని మాత్రం సంపాదించుకున్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన పాత్రలు నేటికీ మనల్ని నవ్విస్తూనే ఉంటాయి. అప్పారావు జీవితం మనకు నేర్పే పాఠం ఒక్కటే.. ఉన్నంతలో తృప్తిగా బతకడం, తోటి వారికి సాయం చేయడం.



# పొరబాటున ముట్టుకున్నారో మటాషంతే!

మామిడి పండ్లు సాధారణంగా ఆరోగ్యానికి మేలు చేసేవే. అందుకే పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే కొంత మందికి మామిడి పండ్లు తినడం ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నోటి అలెర్జీ సిండ్రోమ్, మధుమేహం, జీర్ణ సమస్యలు వంటి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లను వైద్యాల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే..

నోటి అలెర్జీ సిండ్రోమ్

కొంతమందికి పుప్పొడి అలెర్జీ ఉంటుంది. అంటే మామిడి పండ్లు తిన్న తర్వాత వారి నోరు దురదగా అనిపించడం, బొబ్బలు, గొంతు నొప్పి, పెదవుల సమస్యలు వస్తాయి. పుప్పొడి అలెర్జీ ఉన్నవారు మామిడి పండు తినే ముందు నిపుణుడిని సంప్రదించాలి. ఒకవేళ పొరపాటున తింటే చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. అందువల్ల ఈ సమస్య ఉన్నవారు మామిడి పండ్లకు, మామిడి చెట్లకు దూరంగా ఉండాలి.

మధుమేహం

మామిడి పండ్లలో సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లు తింటే వారి రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల, వారు మామిడి పండ్లను తక్కువ పరిమాణంలో, సరైన సమయంలో తినడం ఉత్తమం. ఒకవేళ మీకు మామిడి పండ్లను ఎక్కువగా తినాలనిపిస్తే తప్పకుండా వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.జీర్ణ సమస్యలు

జీర్ణ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు ఏమి తిన్నా వారికి గ్యాస్ట్రైటిస్ వస్తుంది. వారు ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్‌తో బాధపడతారు. తీపి పదార్థాలు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలుగుతుంది. వారు కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలతో కూడా బాధపడతారు. అందువల్ల ఈ సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లకు దూరంగా ఉండటం మంచిది.

మెడిసిన్‌తో ప్రతిచర్యలు

మామిడి పండ్లలో ఫ్యూరనోకౌమరిన్స్ అనే పదార్థాలు ఉంటాయి. ఇది కాలేయ సమస్యలు ఉన్నవారికి లేదా ఇతర అనారోగ్య సమస్యలకు మందులు తీసుకుంటున్న వారికి



ఇబ్బంది కలిగించవచ్చు. మీరు ఏవైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు మందులు వాడుతున్నట్లయితే, మామిడి పండ్లు తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఎక్కువగా మామిడిపండ్లు తినడం వల్ల కడుపులో అసౌకర్యం కలగవచ్చు. గ్యాస్ కలిగించే ఆహార పదార్థాలతో పాటు మామిడిపండ్లు తినడం వల్ల తీవ్రమైన కడుపు సమస్యలు వస్తాయి. కాబట్టి, ఒకేసారి ఎక్కువగా మామిడిపండ్లు తినవద్దు. కానీ మీరు వాటి రసం తీసి తాగవచ్చు. చక్కెర లేకుండా కేవలం రసం తాగడం మంచిది కాదు. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మామిడిపండ్లు తినాలా వద్దా అనే దాని గురించి వైద్యుడి సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి.

గమనిక: ఇక్కడ అందించిన సమాచారం, పరిష్కారాలు సాధారణ జ్ఞానంపై ఆధారపడి ఉన్నాయి. మేము వాటిని ఆమోదించడం లేదు. దయచేసి వాటిని అనుసరించే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించండి.

# వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?




తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

# సీఎస్‌కే దిగ్గజాన్ని ఎంచుకున్న బీసీసీఐ




భారత క్రికెట్ నియంత్రణ మండలి దేశీయ క్రికెట్ అభివృద్ధి కోసం మరో కీలక అడుగు వేసింది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఇప్పుడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ )లో కోచింగ్ బాధ్యతల కోసం 10 మంది భారత మాజీ క్రికెటర్లను ఎంపిక చేసింది. ఈ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ పేసర్, ధోనీ నమ్మకస్థుడైన లక్ష్మీపతి బాలాజీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. విదేశీ కోచ్‌ల విధానానికి స్వస్తి పలికి, స్వదేశీ నిపుణులకే పెద్దపీట వేయాలని బీసీసీఐ నిర్ణయించుకుంది. గతంలో ఆస్ట్రేలియాకు చెందిన ట్రాయ్ కూలీ ఇక్కడ బౌలింగ్ కోచ్‌గా ఉండేవారు. ఆయన పదవీకాలం ముగిసిన తర్వాత ఇంగ్లాండ్ కోచ్ స్టెఫాన్ జోన్స్‌తో బీసీసీఐ చర్చలు జరిపింది. అయితే కొన్ని కారణాల వల్ల ఆ డీల్ కుదరలేదు. దీంతో భారత ఆటగాళ్లకు మన దేశ పరిస్థితులు బాగా తెలిసిన మన కోచ్‌లే బెటర్ అని భావించిన బోర్డు, కేవలం భారతీయులనే నియమించాలని ఫిక్స్ అయింది. లక్ష్మీపతి బాలాజీతో పాటు పంజాబ్ కింగ్స్ మాజీ పేసర్ వి.ఆర్.వి సింగ్ కూడా బౌలింగ్ కోచ్‌ల జాబితాలో ఉన్నారు.

లక్ష్మీపతి బాలాజీకి ఐపీఎల్‌లో ఘనమైన చరిత్ర ఉంది. ఐపీఎల్ తొలి సీజన్‌లోనే సీఎస్‌కే తరపున హ్యాట్రిక్ వికెట్లు తీసి రికార్డు సృష్టించిన బాలాజీ, ఎంఎస్ ధోనీకి అత్యంత నమ్మకమైన బౌలర్‌గా గుర్తింపు పొందారు. కేవలం ఆటగాడిగానే కాకుండా, 2018 నుండి 2022 వరకు చెన్నై సూపర్ కింగ్స్‌కు బౌలింగ్ కోచ్‌గా కూడా పనిచేశారు. ఆయనకున్న ఈ అనుభవం భారత్‌లోని యువ బౌలర్లను తీర్చిదిద్దడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని బీసీసీఐ నమ్ముతోంది.కేవలం బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాలకు కూడా కొత్త కోచ్‌లను ఎంపిక చేశారు. కర్ణాటక మాజీ ఆటగాడు యెరే గౌడ్ బ్యాటింగ్ కోచ్‌గా, రాజస్థాన్ రాయల్స్ మాజీ సభ్యుడు దిశాంత్ యాగ్నిక్ ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. వీరితో పాటు జమ్మూ కాశ్మీర్ రంజీ కోచ్ పి.కృష్ణకుమార్, భారత మహిళా జట్టు మాజీ క్రీడాకారిణి సునేత్రా పరంజపే కూడా ఈ పది మంది కోచ్‌ల బృందంలో ఉండనున్నారు. వీరంతా బెంగళూరు వేదికగా భారత భవిష్యత్తు క్రికెటర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.